ప్రజాశక్తి



శనివారం 22 జులై 2023 | 5 | కర్నూలు

ఎడతెరపి లేని వర్షం...

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఎడతెరపిలేని వాన కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకూ జల్లులతో కూడిన వర్షం పడింది. కర్నూలు నగరంలో మధ్యాహ్నం కాసేపు తెరపి ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ జోరు వాన మొదలైంది. సాయంత్రం జోరు వాన కురిసింది. వర్షం దాటికి కర్నూలు నగరంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రధాన కూడళ్లలో నీళ్లు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాజ్ విహార్ కూడలి, బళ్లారి చౌరస్తా, ఓల్డ్ టౌన్, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, చెన్నమ్మ సర్కిల్, కృష్ణా నగర్ ప్రాంతాల్లో నీరు చేరడంతో కాలువలు పొంగి పొర్లాయి. ఎడతెరపి లేకుండా ఇలాగే వర్షం కొనసాగితే ఇటీవల విత్తిన పత్తి పంట మొలకలు రాకుండా పోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భద్రత గాలికే..!

- నిబంధనలు పాటించని పరిశ్రమలు
- గ్రీన్‌కోలో రెండు ప్రాణాలు బలి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పరిశ్రమల్లో కార్మికుల భద్రత గాలిలో దీపంలా మారింది. పరిశ్రమలు నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీని ఫలితంగానే నిర్మాణంలోని గ్రీన్‌కో పరిశ్రమలో ఇద్దరు బీహార్ కార్మికులు బలయ్యారు....

ప్రయివేటు పరిశ్రమల్లో భద్రతాలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పని ప్రదేశాల్లో కార్మికులు మృత్యువాత పడుతుండటమే అందుకు నిదర్శనం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4 ఇండస్ట్రియల్ ఎస్టేట్లు ఉన్నాయి. వాటిలోని పరిశ్రమలతో పాటు జిల్లా వ్యాప్తంగా 23 భారీ పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా సిమెంట్, కెమికల్, స్పాంజ్ ఐరన్, పివిసి పైపులు, పారిశ్రామిక ఆల్కహాల్, పుట్టగొడుగుల ఉత్పత్తి పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో 9,613 మంది పని చేస్తున్నారు. జిల్లాలో 5,165 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో 44,048 మంది ఉపాధి పొందుతున్నారు. పరిశ్రమల్లో వివిధ దశల్లో తనిఖీలు తప్పనిసరిగా చేయాలి. ప్రైవేటుగా థర్డ్ పార్టీ, ఆపై కాలుష్య నియంత్రణశాఖ, కార్మికశాఖ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, హజర్డస్ ఫ్యాక్టరీస్ (పెద్ద పరిశ్రమలకు) ప్రత్యేకంగా నియమితులైన సేఫ్టీ అధికారి, ఇవికాకుండా కార్మికుల భాగస్వామ్యంతో సేఫ్టీ కమిటీ. ఇలా ఆయా పరిశ్రమలకు తగినట్లు మూడు నెలలకోసారి తనిఖీలు సాగించాలి. గుర్తించిన లోపాలు సరి చేసుకోవాలి. లేకుంటే కఠిన చర్యలు తీసుకోవాలి. తనిఖీలు చేసి లోపాలను గుర్తించినా చాలా చోట్ల లంచాల మత్తు, అధికార సిఫార్సులతో పట్టీపట్టనట్లు వ్యవహరించడం ప్రమాదాలకు దారి తీస్తోంది. దీంతో పని ప్రదేశాల్లోనే కార్మికులు మృత్యువాతపడుతున్నారు. నంద్యాల జిల్లా పాణ్యం మండలంలో నిర్మిస్తున్న గ్రీన్‌కో విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమ ముందు నుంచీ వివాదాల మయంగా మారింది. తొలుత పరిశ్రమకు భూములిచ్చిన వారికి పరిహారం ఇవ్వకుండా నిర్బంధం ప్రయోగించి వార్తల్లోకెక్కిన ఈ పరిశ్రమ నిర్మాణ పనుల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటూ వివాదాలకు కారణం అవుతోంది. నిర్మాణంలో ఉన్న గ్రీన్‌కో పరిశ్రమలో శుక్రవారం ప్రమాదం చోటు చేసుకోవడంతో ఇద్దరు బీహార్ కార్మికులు మృత్యువాతపడ్డారు. పరిశ్రమలో నాలుగో టన్నెల్ సాల్ట్ జోన్ పరిధిలో టన్నెల్ లోపలి భాగంగా పనులు జరుగుతుండగా ఒక్క సారిగా టన్నెల్ పై భాగం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో టన్నెల్ లోపల పనులు చేస్తున్న కూలీల్లో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన కార్మికులను బీహార్ రాష్ట్రం లవలాంగ్‌కు చెందిన మునేరిక్(33), కర్నిబార్ గ్రామానికి చెందిన సోను కుమార్ (20)గా గుర్తించారు. మరో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని అంబులెన్స్‌లో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో టన్నెల్ ప్రాంతంలో పది మంది కూలీలు ఉన్నట్లు సమాచారం. ఘటన జరిగిన వెంటనే బీహార్ వాసులు కోపంతో రగిలి పోయారు. గ్రీన్ కో కు చెందిన వాహనాలను, అంబులెన్స్‌ను ధ్వంసం చేశారు. ఆ ప్రాంతం అంతా రణరంగంగా మారింది. కంపెనీ ప్రతినిధులు మీడియా వారికి ప్రవేశం లేకుండా అడ్డంకులు సృష్టించారు. గురువారం రాత్రికూడ ఒక వ్యక్తికి ప్రొక్లైన్ తగిలి చనిపోయినట్లు సమాచారం. సరైన వసతులు కార్మికులకు కల్పించకుండా వారి ప్రాణాలతో చెలగాటం ఆడతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యక్తం అవుతోంది.



మెగా చెక్కును అందజేస్తున్న జెసి, ఎమ్మెల్యే

వైఎస్ఆర్ నేతన్న నేస్తం
రూ.8.30 కోట్లు జమ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ నేతన్న నేస్తం ఐదవ విడత ద్వారా జిల్లాలో 3461 మంది చేనేత కార్మికులకు రూ. 8.30 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించిందని జెసి నారపురెడ్డి మౌర్య తెలిపారు. శుక్రవారం వైఎస్ఆర్ నేతన్న నేస్తం ఆర్థిక సహాయాన్ని సిఎం జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఎమ్మెల్యే డాక్టరు జె.సుధాకర్, జౌళి శాఖ డెవలప్మెంట్ అధికారి నరసింహారెడ్డి పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా జిల్లాలో 5వ విడత ద్వారా 3461 మంది లబ్ధిదారులకు రూ.8.30 కోట్లు ఆర్థిక సాయం అందించామన్నారు. ఇందులో అత్యధికంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 1978 మంది లబ్ధదారులకు రూ.474.72లక్షలు, కోడుమూరు 1046 మంది లబ్ధిదారులకు రూ.251.04 లక్షలు, ఆదోని 318 మంది లబ్ధదారులకు రూ.76.32 లక్షలు, పత్తికొండ 65 మంది లబ్ధదారులకు రూ.15.60 లక్షలు, మంత్రాలయం 13 మంది లబ్ధిదారులకు రూ.3.12 లక్షలు, ఆలూరు 07 మంది లబ్ధదారులకు రూ.1.68లక్షలు, కర్నూలు నియోజకవర్గంలో 34 మంది లబ్ధదారులకు రూ.8.16లక్షలు లబ్ధి పొందారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుని లబ్ధిదారులు ఆర్థికాభివృద్ధి సాధించాలని జెసి సూచించారు. అనంతరం రూ.8.30కోట్ల మెగా చెక్కును జెసి, ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్, లబ్ధిదారులకు అందించారు. జౌళి శాఖ ఎడిఎలు పెద్దయ్య, శ్రీవాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన అవసరం

- జెసి నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై సెబ్ అదనపు ఎస్‌పి కృష్ణకాంత్ పటేల్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులతో జాయింట్ జెసి సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. వాటి వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకొని వారు ఇక్కడ చదువులు పూర్తి చేసుకొని ఉన్నత చదువులు చదవడానికి వేరే యూనివర్సిటీలకు వెళ్లినా డ్రగ్స్‌కు ప్రభావితం కాకుండా ఉంటారన్నారు. అందుకు తగిన అవగాహన సదస్సులు అన్ని పాఠశాలలో, కళాశాలలో ఏర్పాటు చేయాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను జెసి ఆదేశించారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాలలో మత్తుపదార్థాల వాడకం వల్ల జరిగే అనర్థాలను సూచిస్తూ బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. గత సమావేశంలో చర్చించిన దానిమీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని సంబంధిత వైద్యాధికారులను ఆరా తీయగా, మెడికల్ ఆఫీసర్‌తో ప్రతి పిహెచ్‌సి కేంద్రంలో ఉన్న సిబ్బందికి మాదకద్రవ్య వ్యసనం లక్షణాలను గుర్తించడానికి తగిన శిక్షణ ఇచ్చామన్నారు. ఇంతవరకు అటువంటి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించలేదని తెలిపారు. అటువంటి లక్షణాలు ఉన్న వారిని ఎవరినైనా గుర్తించినట్లయితే వారిని కౌన్సిలింగ్‌కు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు అటువంటి వారిని గుర్తించి ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో డిఆడిక్షన్ సెంటర్‌కు పంపించే వారి వివరాలను సెబ్ కార్యాలయముకు కూడా పంపాలని డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో నోడల్ అధికారి, ఎస్టీ,ఎస్సీ సెల్ డిఎస్‌పి జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను జెసి ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, కర్నూలు ఆర్‌డిఓ హరి ప్రసాద్, పత్తికొండ ఆర్‌డిఓ మోహన్ దాస్, ఎస్టీ, ఎస్సీ సెల్ డిఎస్‌పి యుగంధర్ బాబు, డిఎఫ్ఓ పి.శివశంకర్ రెడ్డి, అసిస్టెంట్ డ్రగ్ ఇన్స్‌పెక్టర్ రమాదేవి, రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీధర్, ఆర్‌టిసి ఆర్ఎం టికె. రామం, టిబి అధికారి డాక్టర్ భాస్కర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి నారపురెడ్డి మౌర్య

కుల ఉన్మాదులను అరెస్టు చేయాలి

- మణిపూర్ ఘటనపై ప్రజా సంఘాల ఆగ్రహం - కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

మణిపూర్‌లో మహిళలను నగ్నంగా తిప్పిన వారిని , ఒంగోలులో గిరిజనుడిపై మూత్రం పోసిన కుల ఉన్మాదులను అరెస్టు చేయాలని కెవిపిఎస్, ఐద్వా, డివైఎఫ్ఐ, ఆర్‌విఎస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు ఎండి. ఆనంద్ బాబు, ఎన్.అలివేలు, నగేష్, గురుశేఖర్, అబ్దుల్లాలు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ గాంధీ విగ్రహం ముందు మణిపూర్‌లో మహిళలను నగ్నంగా తిప్పిన మానవ మృగాలను, ఒంగోలులో గిరిజనుడిపై మూత్రం పోసిన మూర్ఖులను అరెస్ట్ చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. కెవిపిఎస్ మహిళా నాయకులు డి విజయమ్మ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ దేశంలో అరాచకత్వం రాజ్యమేలుతున్నా మోడీ,షాలు నీరో చక్రవర్తిని మించి నిద్ర నటిస్తున్నారన్నారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను నియంత్రించలేని పాలకులు, అక్కడ జరుగుతున్న అఘాయిత్యాలు మాత్రం బయటికి రాకుండా మీడియాను నిలపగలిగాయన్నారు. దేశానికి రక్షణగా ఉన్న సైనికుడి భార్యనే రక్షించలేని దేశభక్తులు పాలకులుగా ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగించి, ఆపై మానవ మగాల్లా పైబడి అత్యాచారం చేశారన్నారు. అడ్డుకోబోయిన ఓ మహిళ తండ్రి, తమ్ముని చంపేశారన్నారు. ఇంతటి దారుణాలు జరుగుతున్నా పల్లికలించే మాటలు తప్ప చేతలు శూన్యమన్నారు. మరోవైపు మధ్యప్రదేశ్ ఘటన మానక ముందే. రాష్ట్రంలోని ఒంగోలు పట్టణ కేంద్రంలో గిరిజనుడి ముఖంపై మూత్రం పోసిన మూర్ఖులను ఫిర్యాదు చేసిన అరెస్టు చేయకుండా, సోషల్ మీడియాలో వైరల్ అయిన తర్వాత ఇప్పుడు వెతికే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మహిళలు, దళితులు, గిరిజనుల పైన జరుగుతున్న అఘాయిత్యాలలో దోషులను వెంటనే అరెస్టు చేయడంతో పాటు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపించి, తక్షణమే శిక్షలు పడేలాగా, ఇలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో కలిసి వచ్చే వారందరిని కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో ఐద్వా జిల్లా అధ్యక్షులు అరుణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ సుజాత, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శిరీష, జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, నాయకులు హుస్సేన్‌బాష, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎన్‌జి.కృష్ణ, గురుస్వామి, భాస్కర్, రోషన్న, చక్రపాణి, మద్దిలేటి, ఆర్‌విఎస్ జిల్లా నాయకులు శేషాద్రి, శ్రీను, శేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు అమర్, యోగి, సిఐటియు నాయకులు విజయ్, చంద్ర పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

వ్యవసాయ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి- సి బెళగల్

సి బెళగల్‌లో మండల ఎఒ మల్లేష్ అధ్యక్షతన ఎడిఎ సాలూరెడ్డి, జిఎం వేదమని, డిఆర్‌సి హేమలత లు శుక్రవారం ఎరువుల, మందుల దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. నాగసాయి దుకాణంలో రూ.2.5 లక్షల విలువైన విత్తనాలు, విశ్వజిత్ దుకాణంలో రూ.1.7 లక్షల విత్తనాలకు సరియగు బిల్లులు లేనందున అమ్మకం నిషేధం చేశారు. ఇందులోనే రైతులకు అమ్మకాల్లో తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు.

తనిఖీలు చేస్తున్న వ్యవసాయ అధికారులు

40 లీటర్ల నాటు సారా స్వాధీనం

ఐదుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి- వెల్దుర్తి

కోడుమూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండలం ఎక్సైజ్ నేరాల నిమిత్తం సెబ్ ఎస్ఐ కోడుమూరు వారి సిబ్బంది, వెల్దుర్తి ఎస్ఐ సిబ్బందితో కలిసి శుక్రవారం దాడులు జరిపారు. బోయిన పల్లె , బుక్కాపురం గ్రామాలకు చేరుకుని దాడులు జరపగా అందులో బోయిన పల్లెకు చెందిన కుంటల రామాంజనేయులు దగ్గర నుండి 10 లీటర్ల నాటు సారాయి , బుక్కాపురం గ్రామానికి చెందిన బోయ లక్ష్మన్న, మద్దిలేటి, చంద్రన్న, మద్దమ్మ దగ్గర నుండి 30 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకుని మొత్తం ఐదుగురిపై కేసులను నమోదు చేసి అరెస్టు చేశారు. ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం డోన్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు.

టిడిపి నగర అధ్యక్షుడిగా నాగరాజు యాదవ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూల్లో పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని కర్నూలు నగర టిడిపి అధ్యక్షుడు నాగరాజు యాదవ్ కు కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి భరత్ సూచించారు. గత నెల 29న కర్నూలు నగర అధ్యక్షుడిగా పి నాగరాజు యాదవ్‌ను టిజి భరత్ నియమించారు. ఆయన శుక్రవారం మౌర్య ఇన్‌లోని టిజి భరత్ కార్యాలయంలో ఆయన సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. యాదవ సంఘంలో మంచి ప్రాబల్యం కలిగిన నేత నాగరాజు యాదవ్‌ను టిడిపిని పటిష్టం చేసే ఉద్దేశంతోనే నగర అధ్యక్షుడిగా నియమించినట్లు టిజి భరత్ తెలిపారు. కర్నూల్లో టిడిపి బలోపేతానికి కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీ అప్పగించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని చెప్పారు. క్రమశిక్షణతో పనిచేస్తూ అందరినీ కలుపుకొని ముందుకు పోవాలన్నారు. తనపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన టిజి భరత్‌కు నాగరాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రీన్‌కో ప్రమాద బాధితులకు రూ.50 లక్షలు ఇవ్వాలి

సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : పాణ్యం నియోజకవర్గం గుమితం తండా గ్రామ సమీపంలో గ్రీన్ కో కంపెనీ నిర్మిస్తున్న హైడల్ ప్రాజెక్టులో పనిచేస్తూ జరిగిన ప్రమాదంలో చనిపోయిన బీహార్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి జి.రామకృష్ణ , జిల్లా కమిటీ సభ్యులు ఎండి.ఆనంద్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రీన్ కో కంపెనీలో జరిగిన ప్రమాద సంఘటనను గౌస్ దేశాయ్, రామకృష్ణ, ఎండి ఆనంద్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు, పాణ్యం మండలాల మధ్య కొండల్లో గ్రీన్ కో కంపెనీ నిర్మిస్తున్న హైడల్ ప్రాజెక్టులో పని చేస్తున్న బీహార్ వలస కార్మికులు చనిపోవడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా కార్మికులకు పనిలో దింపడం దుర్మార్గమని అన్నారు. జిల్లా అధికారులు కూడా కంపెనీ యాజమాన్యం తన ఇష్టానుసారం పనులు చేస్తున్నా చూసి చూడనట్టు ఉన్నదని విమర్శించారు. వలస కార్మికులకు ప్రత్యేక చట్టం ఉన్నా ఆ చట్టం ప్రకారం ఏ ఒక్కటి కూడా అక్కడ అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రమాద సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని, ఆ ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత రక్షణ చర్యలు తీసుకునేలా యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.ఐదు లక్షల రూపాయలు సహాయం అందించాలని, కంపెనీ నుండి ఒక్కో కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పెద్దపాడుకు తాగునీరు అందించాలి : సిపిఎం

పెద్దపాడులో మాట్లాడుతున్న జి.రామకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పెద్దపాడు గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మహాపాదయాత్రను జయప్రదం చేయాలని శుక్రవారం కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో మండల కార్యదర్శి మధు అధ్యక్షతన నిర్వహిస్తున్న జీపు జాతాను జి.రామకృష్ణ ప్రారంభించారు. జి.రామకష్ణ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి గ్రామం పెద్దపాడులో నేటికి తాగునీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. గ్రామాలలో రోడ్లు మురికి కాలువలు స్మశానం సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. హంద్రీనీవా కల్లూరు మండలం మీదుగా పోయినప్పటికీ సాగునీటి సమస్య పరిష్కరించలేదన్నారు. తడకనపల్లె చిన్నటేకూరు ఉలిందకొండ చెరువులకు నీళ్లు నింపితే వందల ఎకరాలకు సాగునీరు లభ్యత అవుతుందన్నారు. చిన్నరాయనతిప్ప రిజర్వాయర్కు నీళ్ల నింపి వంటకాల్వలు ఏర్పాటు చేసినట్లయితే రెండు కార్లు పంటలు పండి మండల రైతులు ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 31 కలెక్టరేట్ ముట్టడి ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొన్నారు. మండల నాయకులు ఎ.కృష్ణ, రామాంజనేయులు, గోపి, మద్దిలేటి, మల్లికార్జున, లోకరాజు, శేఖరు తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ: జిల్లా సమగ్ర అభివద్ధికి నిధు కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ గ్రామంలో ప్రారంభమైన జీపుజాతా చిన్నహుల్తి, పెద్దహుల్తి, జూటూరు, దేవనబండ, మండగిరి, అగ్రహారం, పందికోన, పులికొండ ,కనకదిన్నె, కోతిరెళ్ల,దూదేకొండ తండాలలో పర్యటించింది. సిపిఎం మండల నాయకులు పెద్దహుల్తి సురేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి రంగారెడ్డి , నాయకులు దస్తగిరి, వెంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. జిల్లా సమగ్ర అభివద్ధికై ఈనెల 26 నుండి 31వ తేదీ వరకు ఆదోని నుండి కర్నూల్ కలెక్టరేట్ వరకు జరిగే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు

పత్తికొండలో మాట్లాడుతున్న రంగారెడ్డి

విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

విద్యార్థులను ఒత్తిడికి గురిచేయొద్దు

ఆరోగ్య పరిరక్షణకు డాక్టర్ శంకర్‌శర్మ సూచనలు

నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, మార్కులు ర్యాంకుల పేరుతో ఒత్తిడికి గురి చేయవద్దని ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ కోరారు. శుక్రవారం కర్నూలు నగరంలోని 49వ వార్డు సంకల్ బాగ్ లోని భాష్యం పాఠశాలలో ఆరోగ్య పరిరక్షణ- వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పెన్సిళ్లను, పెన్నులను ,కంబాక్స్‌లను ఆయన పంపిణీ చేశారు. డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ వ్యాయమంతో పాటు మంచి ఆహారం తీసుకోవడంతో శరీరం ధృఢంగా ఉంటుందన్నారు. యోగ, ధ్యానం చేయటం వల్ల మానసిక ఒత్తిడి లేకుండా ఉంటుందన్నారు. ఉద్యానవనాలు, పార్కులు, మంచి వాతావరణ ప్రదేశాలలో పిల్లలను తీసుకెళ్లాలన్నారు.స్మార్ట్ ఫోన్ల వాడకం తగ్గించాలని, సోషల్ మీడియా వల్ల ఆలోచనలలో మార్పు రాకుండా చూడాలన్నారు.

18 నుంచి 30 ఏళ్ల వయసు వారు ప్రపంచంలో నే అధికముగా భారత దేశంలోనే ఉన్నారని, ఇతర దేశాలలో వృద్ధులు ఉన్నారని తెలిపారు. అందుకే ప్రపంచం మన దేశం వైపు చూడాల్సి వస్తుందని చెప్పారు.రోజు పిల్లలు వ్యాయామం చేయాలని, బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, శుభ్రంగా ఉండాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో తాగునీటిని కాచి చల్లార్చిన తర్వాతే తాగాలన్నారు. దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విశ జ్వరాలు, డెంగీ వంటి ప్రమాదకరమైన వ్యాధులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు

భర్త నాలుకను కొరికిన భార్య

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం ఎల్లమ్మగుట్ట తండాలో భర్తనాలుకను భార్య పుష్పవతి కొరికిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరుకు చెందిన తారాచందు నాయక్ తుగ్గలి మండలం ఎల్లమ్మగుట్ట తండాకు చెందిన పుష్పవతి 2015 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు సంతానం. కొన్నేళ్ల పాటు సజావుగా సాగిన కాపురంలో గత సంవత్సరం నుండి గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం భార్య పుష్పవతిని ప్రేమతో ముద్దు పెట్టడానికి వెళ్లిన భర్తను ఏకంగా నాలుకను కొరికింది. రక్త గాయంతో ఉన్న ఆయనను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు అనంతపురం జిల్లా గుత్తి ఆస్పత్రికి తరలించారు.

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్

కార్మికులను రెగ్యులర్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, నాయకులు తిప్పన్న డిమాండ్ చేశారు. శుక్రవారం దశలవారీగా చేపట్టే ఆందోళనను జయప్రదం చేయాలని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.27 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పచ్చదనం పెంపొందించాలి

- సర్పంచి అయ్యమ్మ

ప్రజాశక్తి - కోసిగి

మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచి అయ్యమ్మ

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోసిగి మేజర్ పంచాయతీ సర్పంచి ఎస్.అయ్యమ్మ, ఇన్‌ఛార్జీ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మొక్కలను పెంచి గ్రామాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దాలని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వర్షాకాలం కావడంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులను కోరారు. వైసిపి సీనియర్ నాయకులు ఎస్.మాణిక్య రాజు, వార్డు మెంబర్ ఈరన్న, నాయకులు నాడిగేని నాగరాజు, ఎస్.రాజేష్ పాల్గొన్నారు.

రైతులు గ్లౌజులు వాడాలి : ఎఒ

ప్రజాశక్తి - హాలహర్వి

పంటలకు రసాయనిక మందులు స్ప్రే చేసేటప్పుడు రైతులు చేతులకు గ్లౌజులు, ముక్కుకు గుడ్డ, కళ్లకు అద్దాలు వాడాలని ఎఒ శివశంకర్ సూచించారు. శుక్రవారం మండలంలోని బిలేహాళ్ గ్రామంలో 'పొలంబడి' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మందులు స్ప్రే చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోకుంటే మందులు పీల్చుకొని, భోజనం చేసేటప్పుడు చేతులు సరిగా కడగకపోవడం, మత్తుగా ఉండి వాంతులు, విరోచనాలు అవుతాయని తెలిపారు. 'పొలంబడి' కింద ప్రతివారమూ సమావేశమై పంట విత్తినప్పటి నుంచి కోసే వరకు 14 వారాలపాటు రైతులకు సలహాలు, సూచనలు ఇస్తామని చెప్పారు. నాణ్యమైన పంట అధిక దిగుబడి తీసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్పంచి, విఎఎ రాజేంద్ర పాల్గొన్నారు.

కొత్తపేట రోడ్డు వేయాలి

- రోడ్డుపై జనసేన బైఠాయింపు

ప్రజాశక్తి- దేవనకొండ

రోడ్డుపై బైఠాయించిన వెంకప్ప, గ్రామస్తులు

మండలంలోని కొత్తపేట గ్రామ మట్టి రహదారిపై బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ గ్రామ రహదారి స్టేజి వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు, జనసేన కార్యకర్తలతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ గత మూడేళ్ల క్రితం రోడ్డు నిర్మాణం చేపడతామని భూమి పూజ చేసి గాలికి వదిలేశారని తెలిపారు. గుంతలమయమైన ఈ రహదారిపై ప్రయాణం చేసే బడిపిల్లలు, గర్భిణులు, బాలింతలు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే రోడ్డు పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు మగ్బుల్, బడేసాబ్, నందు, వీరేష్, మురళీ, కృప, సంజు పాల్గొన్నారు.

రాజగోపురం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం, శాశ్వత అన్నదాన కార్యక్రమానికి భక్తుడు విరాళం ఇచ్చినట్లు దేవాలయ ముఖ్య అర్చకులు శివపుత్ర తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన కనకండ్ల వెంకటేష్ కీర్తిశేషులు రాయదుర్గం ఈరమ్మ జ్ఞాపకార్థం రూ.1.21 లక్షలను విరాళంగా చెల్లించారన్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం కల్పించి, బాండు పేపర్‌తో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందించి పూలమాలతో సన్మానించారు.

మహా పాదయాత్రను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి - కోసిగి

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 31 వరకు చేపట్టే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు, మండల కన్వీనర్ రాముడు కోరారు. శుక్రవారం కోసిగిలో ఆటో జాతాను ప్రారంభించి మాట్లాడారు. కోసిగి మండలం అత్యంత వెనుకబడిందని, ఈ మండలం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉందని తెలిపారు. సాగునీటి వనరులు పరిమితంగా ఉన్నాయని, నిత్యం కరువు కాటకాలకు గురవుతుందని చెప్పారు. ఖరీఫ్ సీజన్ తర్వాత గ్రామాలకు గ్రామాలే వలసలు వెళ్తాయని తెలిపారు. మండలం సమగ్రాభివృద్ధి జరగాలంటే ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం పూర్తి చేయాలని, మండలంలోని అన్ని గ్రామాలకూ సాగునీరందించాలని కోరారు. పులికనుమ నుంచి కోసిగి చుట్టుపక్కల గ్రామాల రైతులకు సాగునీరందించాలని, వలసల నివారణకు ఉపాధి హామీ చట్టం కింద ప్రతి కూలీకీ 200 రోజులు పని దినాలను కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమ నెలకొల్పి ఉపాధి కల్పించాలన్నారు. అన్ని గ్రామాలకు తాగునీరు అందించేందుకు ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం పూర్తి చేసి రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని, క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల నాయకులు వీరేష్, రామకోటి హనుమంతు, నాగేంద్ర, ముక్కరన్న, ప్రకాష్, నీలకంఠప్ప, గోపాల్, రంగ, హనుమంతు, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆదోని : కొత్త పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు తిప్పన్న, వీరేష్, నాగరాజు, వెంకటేష్ డిమాండ్ చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఈనెల 26 నుంచి 31 వరకు చేపట్టే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని పట్టణంలో కాజీపుర, బోయగేరి, మారాటి గేరి, వడ్డేగేరి ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఖనిజ సంపద ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్న పాలకుల వాగ్దానాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాకు ఇచ్చిన హామీ మేరకు చిత్తశుద్ధితో ఇండస్ట్రియల్, హబ్‌లు, ఐటి, ఇతర పరిశ్రమలు ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని కోరారు. ఆదోని, ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్, లెదర్ పార్కును నిర్మించాలని తెలిపారు. జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని, జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు.

ఎమ్మిగనూరు : పట్టణంలోని వైఎస్ఆర్ నగర్ రోడ్లు బురదమయంగా మారి, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉందని సిపిఎం జిల్లా నాయకులు గోవిందు తెలిపారు. సిపిఎం ఎమ్మిగనూరు పట్టణ సమగ్రాభివృద్ధిని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ముగితిపేట, ఎన్‌టిఆర్ కాలనీ, శివన్న నగర్, వైఎస్ నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు పలు సమస్యలను సిపిఎం నాయకుల దృష్టికి తెచ్చారు. అనంతరం సిపిఎం జిల్లా నాయకులు గోవిందు, నాయకులు రాముడు, కృష్ణ, లక్ష్మన్న, లక్ష్మీ నరసయ్య, అబ్దుల్లా, రాజు మాట్లాడారు. పాలకులు ఎన్నికల సందర్భంగా మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుంటున్నారని, తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగల తొక్కుతున్నారని విమర్శించారు. ఇప్పటికే దోమల వల్ల డెంగీ, మలేరియా జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీకి నిధులు మంజూరైనప్పటికీ కమిషనర్ మాత్రం రోడ్లు వేయడాన్ని పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోయారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని సిసి రోడ్లకు మరమ్మతులు చేయాలని, డ్రెయినేజీ నిర్మించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 22, 23, 24న ఎమ్మిగనూరు పట్టణమంతా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రజలు పోరాటాలకు ముందు రావాలని కోరారు.

కోసిగిలో మాట్లాడుతున్న వెంకటేశులు

ఎమ్మిగనూరులో రోడ్లపై మురుగు, వర్షపు నీరు చూపుతున్న నాయకులు

14,15వ ఆర్థిక సంఘం నిధులు జమ చేయాలి

- ఇన్‌పుట్ సబ్సిడీ కింద రైతులకు పరిహారం అందించాలి
- సచివాలయ నిర్మాణాలను పూర్తి చేయాలి
- సర్వసభ్య సమావేశంలో సర్పంచులు

ప్రజాశక్తి - దేవనకొండ

కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలైన 14, 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల్లోని సర్పంచుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని వెలమకూరు, బేతపల్లి, చెల్లెల చెలిమిల సర్పంచులు భాస్కర్, వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న రామప్ప, నేలతలమర్రి ఎంపిటిసి విజయభాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పంచాయతీలకు మంజూరయ్యే నిధులను సైతం వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలకు దారి మళ్లించిందని తెలిపారు. గ్రామాల్లో వీధిలైట్లు, పారిశుధ్య పనులు, తాగునీటి పంపుల మరమ్మతులు చేయించలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిపి లక్ష్మీదేవి, ఎంపిడిఒ గౌరీ దేవి మాట్లాడుతూ... త్వరలో ఆర్థిక సంఘం నిధులు జమ అవుతాయని తెలిపారు. దేవనకొండ ఎంపిటిసి తపాల శ్రీనివాసులు మాట్లాడుతూ... గ్రామంలో రెండు సచివాలయ భవన నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆటస్థలం కింద 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. సంబంధిత అధికారులు కలెక్టర్‌కు నివేదికలు పంపాలన్నారు. నేలతలమర్రి ఎంపిటిసి విజయభాస్కర్ గౌడ్, వెలమకూర్ సర్పంచి భాస్కర్ మాట్లాడుతూ... ఈఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులు పత్తి విత్తనాలు నాటారని, వర్షాభావ పరిస్థితులతో మొలకలు రాక రైతులు నష్టపోయారని తెలిపారు. గతంలో కరువు కింద ప్రభుత్వాలు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా రైతులకు పరిహారం అందించేవని, ప్రస్తుత ప్రభుత్వం అరకొరగా పంటల ఇన్స్యూరెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. రైతులందరికీ నష్ట పరిహారం అందడం లేదని, గత ప్రభుత్వాలు మాదిరిగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఎఒ సురేష్ బాబు మాట్లాడుతూ... ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎంఇఒలు తిమ్మారెడ్డి, విజయలక్ష్మి, ఇఒఆర్‌డి సూర్యనారాయణ, ఎపిఒ కృష్ణమూర్తి, పశువైద్యాధికారి వెంకటేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మురళీ విజయ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచులు

మాట్లాడుతున్న చిత్ర బృందం

'ఇన్‌ఫార్మర్'ను ఆదరించండి

- మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు, నిర్మాత అగ్రహారం నాగిరెడ్డి, రమాదేవి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

'ఇన్‌ఫార్మర్' చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఎమ్మిగనూరు మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ రఘు కోరారు. శుక్రవారం పట్టణంలోని ఆదోని రోడ్డులో ఉన్న చోటు చాయ్ హోటల్‌లో 'ఇన్‌ఫార్మర్' సినిమా గోడపత్రికను విడుదల చేసి ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోడపత్రికను మున్సిపల్ ఛైర్మన్ చేతుల మీదుగా, మూవీ ట్రైలర్‌ను సినీ నిర్మాతలు అగ్రహారం నాగిరెడ్డి, సంజీవరెడ్డి, రూపా జగదీష్ చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈనెల 23న చిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈ చిత్రం మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డైరెక్టర్ వసంత్ కుమార్, ప్రొడ్యూసర్ ఉమాదేవి, అగ్రహారం నాగిరెడ్డి, హీరో వినోద్ రెడ్డి, హీరోయిన్ చాందినీ విలన్ సాకారం, మిథున్, నటీనటులు మమత, అనికేత్, కొరియోగ్రాఫర్ బోగి, ఫైట్ మాస్టర్ జీవాన్, కెమెరామెన్ గణేష్ పాల్గొన్నారు.

బదినేహాల్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఆదోని

మండలంలోని జి.హోసల్లి నుంచి బదినేహాల్ గ్రామానికి విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భరత్ కుమార్, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్‌టిసి డిపో మేనేజర్ రఫీక్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 80 నుంచి 100 మంది విద్యార్థులు విద్యనభ్యసించేందుకు బదినేహాల్‌కు వెళ్తున్నారని తెలిపారు. ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్సు సౌకర్యం కల్పించాలని, లేకపోతే ఆర్‌టిసి డిపో ముందు నిరసన చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, నాగరాజు, పవన్, గౌస్, రాజు పాల్గొన్నారు.

విఆర్‌ఎలకు పేస్కేల్ అమలు చేయాలి

- సిపిఎం, సిఐటియు మండల నాయకులు

ప్రజాశక్తి - హొళగుంద

విఆర్‌ఎలకు పే స్కేల్ అమలు చేయాలని సిపిఎం, సిఐటియు మండల కార్యదర్శులు వెంకటేష్, నాగరాజు డిమాండ్ చేశారు. విఆర్‌ఎల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం రెండోరోజు దీక్షలు చేపటాటరు. ఈ దీక్షలకు సిఐటియు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా వెంకటేష్, నాగరాజు, విఆర్‌ఎల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య మాట్లాడారు. అధికారం చేపట్టిన వెంటనే విఆర్‌ఎలకు పే స్కేల్ వర్తింపజేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీఇచ్చారని తెలిపారు. వన్ టైం సెటిల్‌మెంట్ కింద 60 ఏళ్లు దాటిన ప్రతి విఆర్‌ఎ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని, విఆర్‌ఎకు విఆర్‌ఒ ప్రమోషన్ కల్పిస్తామని వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా ఇంతవరకు సమస్యలు పరిష్కరించలేదని విమర్శించారు. విఆర్‌ఎలకు టిఎ, డిఎలు నిలిపేసి ఒక్కో విఆర్‌ఎతో రూ.19,200 రికవరీ చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిద్ధలింగ, మౌలాలి, లక్ష్మి, జయప్ప, మహేష్, సోము పాల్గొన్నారు. **ఆలూరు** తహశీల్దార్ కార్యాలయం ముందు రెండోరోజు విఆర్‌ఎలు నిరసన దీక్ష చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణ స్వామి మద్దతు తెలిపి మాట్లాడారు. విఆర్‌ఎల సంఘం డివిజన్ కార్యదర్శి అశోక్, మండల అధ్యక్ష, కార్యదర్శులు కోటప్ప, చెన్నప్ప, తిమ్మన్న, కుమార్, నాగరాజు, వీరేష్ పాల్గొన్నారు. **గోనెగండ్ల**లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట శిబిరం ఏర్పాటు చేసి దీక్షలో కూర్చున్నారు. తహశీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. రంగన్న, రామాంజనేయులు, హనుమంతు, పెద్ద బజారి, మోహన్, లక్ష్మి, దస్తగిరి, టి.రంగన్న పాల్గొన్నారు. **కోసిగి**లోని వైఎస్ఆర్ సర్కిల్‌లో రెండోరోజు దీక్షలు కొనసాగించారు. విఆర్‌ఎల సంఘం డివిజన్ అధ్యక్షులు కోసిగి రాజు, సంఘం నాయకులు శాంతి రాజు, తిక్కయ్య, గురుస్వామి, నాగరాజు, లక్ష్మన్న, ఈరమ్మ, మహాదేవి, చిన్న ఈరమ్మ, నాగేష్, పురుషోత్తం పాల్గొన్నారు.

హొళగుందలో మాట్లాడుతున్న నాయకులు

నియోజకవర్గంలో అభివృద్ధి జాడేది..?

- జనసేన ఇన్‌ఛార్జీ వెంకప్ప

ప్రజాశక్తి-ఆలూరు

పాత డిగ్రీ కళాశాల భవనాన్ని సందర్శిస్తున్న వెంకప్ప

ఆలూరు మంత్రి నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధి జాడ కనిపించడం లేదని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప విమర్శించారు. శుక్రవారం హత్తిబెళగల్ గ్రామ రోడ్డు మార్గంలో ఉన్న డిగ్రీ కళాశాల పాత భవనం స్థలాన్ని జనసేన కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పాలకులు, ప్రస్తుత మంత్రి ఏళ్ల తరబడి నియోజకవర్గాన్ని పాలించినా ఆలూరులో డిగ్రీ, ఐటిఐ కళాశాలకు భూములు కేటాయించినా సొంత భవనాల్లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గిరిజన గురుకుల బాలికల పాఠశాలకు సొంత భవనాల్లేక ఆశ్రమ బాలుర పాఠశాలలోని కొన్ని గదుల్లో విద్యార్థులు మగ్గుతున్నారని చెప్పారు. ఉన్న పాఠశాలలను విలీనం చేస్తూ, ఉపాధ్యాయులు లేక చదువుకు దూరమవుతున్న విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు. గ్రామాల్లో రోడ్లు లేక, ఆలూరులో డ్రెయినేజీ లేక, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంతమార్కెట్ కాంప్లెక్స్, ఎంపిడిఒ కార్యాలయం ముందున్న కాంప్లెక్స్‌లు ప్రారంభించకుండా కమీషన్ల కోసం రెండేళ్లు నిరుపయోగంగా ఉంచారన్నారు. ఎర్రమట్టి, ఇసుక, కర్ణాటక మద్యంతో పాలకులు అభివృద్ధి చెందుతున్నారు తప్ప నియోజకవర్గంలో ఎక్కడా అభివద్ధి లేదన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో జగన్, నియోజకవర్గంలో మంత్రి జయరామ్‌ను

వైఎంకెలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు

- త్వరలోనే తరగతులు ప్రారంభం
- ప్రిన్సిపల్ డాక్టర్ శివారెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నో ఏళ్లుగా విద్యార్థులు ఎదురుచూసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల త్వరలోనే వైఎంకె హైస్కూల్ భవనంలో తరగతులు ప్రారంభమవుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివారెడ్డి తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ ప్రకారం కొత్తగా ఏర్పాటు చేసే డిగ్రీ కళాశాలలకు మూడు కోర్సులు మాత్రమే మంజూరు అవుతాయన్నారు. బిఎ ఎకనామిక్స్, బికాంలో జనరల్ మేజర్, మైనర్ కంప్యూటర్. బీఎస్సీలో బిజెడ్‌సి కోర్సులు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో కళాశాల పేరుతో 60 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వెబ్ ఆప్షన్ వచ్చిందని, చేరే వారి సంఖ్య మరింత పెరగవచ్చని వివరించారు. గత 50 రోజులుగా ప్రభుత్వ బాలికల కళాశాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి డిగ్రీ కళాశాల గురించి అవగాహన కల్పించామని తెలిపారు. పత్తికొండ, ఎమ్మిగనూరు డిగ్రీ కళాశాలల నుంచి ఇక్కడికి ఫ్యాకల్టీని నియమిస్తారన్నారు. వచ్చే ఏడాది మరిన్ని కోర్సులు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సహకారంతో వైఎంకె హైస్కూల్ భవనం మ్యాపింగ్ చేసి మెజర్మెంట్‌తో ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపామని చెప్పారు. అక్కడే త్వరలోనే తరగతులు ప్రారంభమవుతాయని, ఎవరూ అపోహ పడవద్దని తెలిపారు.

వాలంటీర్లకు ఘన సన్మానం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

పెద్దకడబూరులోని సచివాలయం-2లో వాలంటీర్లకు సన్మానం నిర్వహించారు. ఎంపిడిఒ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్పంచి రామాంజనేయులు అధ్యక్షతన శుక్రవారం 'జగనన్న సురక్ష' నిర్వహించారు. వైసిపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రా రెడ్డి, విజయేంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, ముక్కరన్న, ఆర్లప్పలు విశిష్టత సేవలందించిన వాలంటీర్లకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు.

IN THE COURT OF THE IV ADDL.JUNIOR CIVIL JUDGE : KURNOOL
I.A.NO.539/2022 in OS.NO.765/2019
Shah Narendr Kumar Bhandari. ...Petitioner/Plaintiff
-Vs -
Yelkuru Sathyanarayana Setty (Died) by Lr.s Ramu and others. ...Respondents

NOTICE TO RESPONDENTS 1 AND 3

R1. Ramu S/o late Yelkuru Sathyanarayana Setty, Iron Mart-Shop.No.18/152 &18/153, Nehru Road, Kurnool.
R2. A.Sada Lakshimi W/o A.Jagadish Guptha, D/o late Yelkuru Sathyanarayana Setty, Road No.1 Venkata Ramana Colony, Kurnool.

Where as the above named Petitioner filed the above petition in the above Court.I.A.No.539/2022 to condone the delay of 922 days in filing the petition Under Order 9 Rule, and the same is posted to 31-8-2023 for your appearance.

Therefore you being the respondents 1 and 2 are here summoned to appear before the Hon'ble Court on 31-8-2023 at 10.30 AM. without fails. it your fails to appear before the Hon'ble Court on the above said date you will be made Set exparte and the petition will be decided in your absence.

BY ORDER OF THE HON'BLE COURT
HG: 31-8-2023.

M.SHAFIULLAH ANSARI
Advocate for Petitioner,
Kurnool.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1155/2019
యస్.వెంకట రామిరెడ్డి. ...వాది
-వర్సెస్-
యస్.కె.జీలాని. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

యస్.కె.జీలాని తండ్రి సత్తార్‌వలి, వ్యాపారం, ఇంటి.నెం.50/348/యం/7, అరోరానగర్, కర్నూలు. ప్రస్తుత నివాసం. ఇంటి.నెం.బి/బి.265, బి,క్యాంపు, విజ్ఞాన మందిరము ఫంక్షన్ హాల్ వెనుక, మున్సిపల్ కార్పోరేషన్ పార్కు ముందర, కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.2,58,000/-, ఇందుపైన ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 31-08-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 31-8-2023

జి.భార్గవి,
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1395/2021
యం.వసంతకుమారి. ...వాది
-వర్సెస్-
జి.రామేశ్వరమ్మ. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

జి.రామేశ్వరమ్మ భర్త జి.రమణారెడ్డి, మద్దూరు గ్రామము, పాములపాడు మండలం, కర్నూలు జిల్లా ప్రస్తుతం కేరాఫ్ డాక్టర్ నర్మద, ఇంటి.నెం.87-1194-1-బి, ప్లాట్ నెం.133, గణేష్‌నగర్ -2, కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.7,69,750/-, ఇందుపైన ముందు వడ్డీ, కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 11-08-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపు కొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 11-8-2023

యంవెంకటరెడ్డి,
సయ్యద్ అశ్ఫక్ హుస్సేన్,
వాది పరం న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.1094/2022
ఆంధ్రప్రగతి ప్రగతి గ్రామీణ బ్యాంకు మెయిన్ బ్రాంచి, కర్నూలు, రెప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజరు. ...వాది
- వర్సెస్ -
పి.వెంకటేశ్వర్లు. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పి.వెంకటేశ్వర్లు తండ్రి లేటు పుల్లయ్యశెట్టి, ఇంటి.నెం.40/808-సి2,శ్రీనివాసనగర్, కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ.4,53,517/- లు ఇందుపైన వడ్డీ,కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి పలుమార్లు సమన్లు పంపినను మీకు చేరనందున కోర్టువారు ఈ పత్రిక ద్వారా సమన్లు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 07-08-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 07-08-2023

బి.అమరనాథ్,
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
ఎ.యస్.నెం.16/2022
యం.ఆదినారాయణ. ...అప్పలెంటు
-వర్సెస్-
దేశాయ్ క్రిష్ణవేణమ్మ డైడ్ బై యల్.ఆర్.యస్, 1.దేశాయ్ పద్మావతమ్మ మరియు 22 ఇతరులు ...రెస్పాండెంట్లు

6,7,11,13,14,19,20,21, మరియు 22 రెస్పాండెంట్ల కు నోటీసులు

ఆర్ 6. నారాయణమ్మ భర్త నాగిరెడ్డి.
ఆర్ 7. తిప్పమ్మ భర్త దేవదాసు.
ఆర్ 11. మంగమ్మ భర్త యం.మద్దిలేటి.
ఆర్ 13. భాస్కర్ తండ్రి లేటు నారాయణ.
ఆర్ 14. రమణమ్మ భర్త కె.వీరన్న.
వీరందరి నివాసం.ఇంటి.నెం.67/97,ఫోర్టు,కర్నూలు.
ఆర్ 19. విజయలక్ష్మి భర్త నాగన్న. ఇంటి.నెం.17/138/25,దబ్బరగుంట, రాధాక్రిష్ణ టాకీస్ వీధి,కర్నూలు.
ఆర్ 20. మంగ భర్త మద్దిలేటి, ఇంటి.నెం.67/97,కాంపౌండ్,ఫోర్టు,కర్నూలు.
ఆర్ 21. యం.తిప్పమ్మ భర్త తెలియదు, ఇంటి.నెం.64/45,లాల్‌బహదూర్‌శాస్త్రి నగర్, మున్సిఫ్‌కోర్టు ఎదురుగా,కర్నూలు.
ఆర్ 22. చిట్టెమ్మ భర్త తెలియదు, ఇంటి.నెం.64/45,లాల్‌బహదూర్‌శాస్త్రి నగర్, మున్సిఫ్‌కోర్టు ఎదురుగా,కర్నూలు.

పై అప్పలెంటు, పై కోర్టు నందు రెస్పాండెంట్లు నెం.6,7,11,13,14,19, 20,21, మరియు 22 మీపై మరియు ఇతరులపై గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు,కర్నూలు వారు ఇచ్చిన ఆర్డర్ ఇన్ ఇ.ఎ.నెం.175/2020 ఇన్ ఇ.పి.నెం.180/2006 ఇన్ ఓ.యస్.నెం.239/2003 పై అప్పీలు దావాను దాఖలు చేసియున్నాడు. పైన కనబరచిన కేసులో ౦స్పాండెంట్లు నెం. 6,7,11,13,14,19,20,21, మరియు 22 అయిన మీకు పలు మార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందువల్ల ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ అప్పీలుపైన మీకు అక్షేపణలు వున్న యెడల 26-07-2023వ తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అప్పీలు మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది: 26-07-2023

యం.ఆర్.క్రిష్ణ,
ఆర్.నరసింహులు,
అర్జీదారు తరుపు న్యాయవాదులు.
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.60/2022
పాలకిట్టి హరిక్రిష్ణ. ...అర్జీదారు
-వర్సెస్-
సి.జయన్న వగైరా. ...రెస్పాండెంట్స్

6 నుండి 14 మరియు 16 వ రెస్పాండెంట్స్ కు నోటీసులు

1.యస్.రమియబి భర్త స్.నూర్‌హమ్మద్. (ఆర్.నెం.6) గవర్నమెంటు స్కూలు, పడిదెంపాడు, కర్నూలు జిల్లా.
2.రాము కేరాఫ్ కంటమాల క్రిష్ణ (ఆర్.నెం.7) యన్.హెచ్.-7 రోడ్డు, గుత్తిరోడ్డు, ఇండస్‌స్కూలు దగ్గర, కర్నూలు.
3.సి.చంద్రరెడ్డి కేరాఫ్ రవీంద్రారెడ్డి, స్వీటుషాపు, లక్ష్మినగర్, గణేష్‌నగర్, పాలకొట్టాల, కల్లూరు, కర్నూలు జిల్లా (ఆర్.నెం.8)
4.పి.వెంకటశివకుమార్ కేరాఫ్ రామక్రిష్ణ, గణేష్‌నగర్-1, కల్లూరు, కర్నూలు జిల్లా (ఆర్.నెం.9)
5.పి.శివప్రసాద్ రెడ్డి కేరాఫ్ చరణ్‌రెడ్డి, ఓమేగా హస్పిటల్ వెనుక, మారుతినగర్, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు (ఆర్.నెం.10)
6.వి.నాగలక్ష్మి తండ్రి చెంచన్న, యస్.సి.కాలనీ, బొల్లవరం గ్రామం, నందికొట్కూరు మండలం, కర్నూలు జిల్లా (ఆర్.నెం.11)
7.కె.మంజుల భర్త కె.వెంకటరామిరెడ్డి,(ఆర్.నెం.12) గౌసియాకాంప్లెక్స్ దగ్గర, లక్ష్మీనగర్ ఎదురుగా, కర్నూలు.
8.రఘునాథరెడ్డి కేరాఫ్ క్రిష్ణారెడ్డి, గవర్నమెంటు టీచర్, గౌసియాకాంప్లెక్స్ దగ్గర, లక్ష్మీనగర్ ఎదురుగా, కర్నూలు. (ఆర్.నెం.13)
9.రామచంద్రారెడ్డి,పిండిగిరిణి కేరాఫ్ పద్మా, నాల్గవ తరగతి ఉద్యోగస్తుల కాలనీ, గణేష్‌నగర్-2, కల్లూరు, కర్నూలు. (ఆర్.నెం.14)
10. రామిరెడ్డి కేరాఫ్ రసూల్ మియ్య,బ్లూస్టార్ షాపు, మద్దూరునగర్,కర్నూలు. (ఆర్.నెం.16)

పై నెంబరు ఐ.పిలో అర్జీదారు తనను దివాళాదారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు చేసినారు. ఇందులో 6 నుండి 14 మరియు 16 వ రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినను తీసుకోనందున ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ అర్జీపైన మీకు అక్షేపణలు వున్న యెడల 14-08-2023వ తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 14-08-2023

యం.ఎ.తిరుపతయ్య,
అర్జీదారు తరుపు న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.పి.నెం.47/2022
సిరివరం విష్ణు. ...అర్జీదారు
- వర్సెస్ -
బి.గిడ్డయ్య వగైరా. ...రెస్పాండెంట్లు

1,4,5,6,7,8,9,10,11,13,14,16,18,19 రెస్పాండెంట్ల కు నోటీసులు

1.బి.గిడ్డయ్య తండ్రి రాముడు, ఇంటి.నెం.77-55-5-6, చింతలముని నగర్, కల్లూరు ఎస్టేట్, కర్నూలు సిటి.
4.శివమ్మ భర్త లేటు వెంకటశివయ్య, ఇంటి.నెం.82-641-84-3, ముజఫర్ నగర్, కల్లూరు ఎస్టేట్, కర్నూలు సిటి.
5. చిట్టెమ్మ ఇంటి.నెం.92-440-87-1ఎ, బళ్ళారిచౌరస్తా, కర్నూలు సిటి.
6. తిరుమలరెడ్డి, ఇంటి.నెం.75-110-84-7-2, శరీన్ నగర్,కల్లూరు, కర్నూలు సిటి.
7.రాజేష్, ఇంటి.నెం.116-41-8, వెంకటరమణకాలనీ, కర్నూలు సిటి.
8. యం.పవన్, ఇంటి.నెం.84-22-1-బి, పలనిహైర్ స్టైల్, చెన్నమ్మసర్కిల్, కల్లూరు, కర్నూలు సిటి.
9.యం/యస్.శృతి ఆటోఫైనాన్స్ కేరాఫ్ బళ్ళారిచౌరస్తా, కర్నూలు సిటి.
10.ప్రసన్న, ఇంటి.నెం.109-101-3, కేరాఫ్ కిరాణం షాప్, చల్లావారివీధి, రక్షా హస్పిటల్ దగ్గర, కల్లూరు, కర్నూలు సిటి.
13.రామ్మోహన్, చిట్టివ్యాపారం, ఇంటి.నెం82-41-80-3, ముజఫర్‌నగర్, కల్లూరు, కర్నూలు సిటి.
14.కె.శివారెడ్డి, ఇంటి.నెం.84-492-2, చెన్నమ్మ సర్కిల్, కలూర్లు, కర్నూలు సిటి.
16.ధీరజ్, ఇంటి.నెం.92-447-84, బళ్ళారి చౌరస్తా, కర్నూలు సిటి.
18.నగరూర్ బాష, ఇంటి.నెం.63-541-3-5, బిర్లాగేటు దగ్గర,కర్నూలు సిటి.
19.ఈడిగరాము, చిట్టి వ్యాపారం, ఇంటి.నెం.82-61-70, ముజఫర్‌నగర్, కల్లూరు, కర్నూలు సిటి.

పై నెంబరు ఐ.పిలో అర్జీదారు అయిన సిరివరం విష్ణు తండ్రి పార్థసారధి,వ్యాపారం, ఇంటి.నెం. 203, డి, బ్లాకు,యెలుకూరు బంగ్లాస్, యన్.టి.ఆర్. బిల్డింగ్స్, కర్నూలు సిటి అను నతుడ తనను దివాళా దారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు చేసినారు. ఇందులో 1,4,5,6,7,8,9, 10,11,13,14,16,18,19 రెస్పాండెంట్ల కు అయిన మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినను తీసుకోనందున ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ అర్జీపైన మీకు అక్షేపణలు వున్న యెడల 03-08-2023వ తేది పగలు 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది:3-08-2023

సి.లోకేశ్వరయ్య,
సి.శాంతమూర్తి,
సి.పవన్‌కుమార్,

నేతన్నకు రూ.2.05 కోట్లు జమ

- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

చేనేత కార్మికుల సంక్షేమం కోసం వైయస్సార్ నేతన్న నేస్తం పథకం కింద జిల్లా వ్యాప్తంగా 857 మంది చేనేతలకు రూ.2.05 కోట్లు జమ చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాల్‌లో తిరుపతి వెంకటగిరి సభ స్థలం నుంచి 5వ విడత వైయస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమాన్ని లైవ్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సామూన్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మునిసిపల్ వైస్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్తకళల సంఘం డైరెక్టర్ సునీత అమృత్ రాజ్ తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ మాట్లాడుతూ అర్హులైన చేనేతలకు ఒక్కొక్కరికి రూ.24 వేలు జమ చేశామన్నారు. మగ్గం ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో వైయస్సార్ నేతన్న నేస్తం పథకం కింద ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 51 మంది చేనేత లబ్ధిదారులకు రూ.12.24 లక్షలు, బనగానపల్లిలో 504 మందికి రూ.120.96 లక్షలు, డోన్ లో 223 మందికి రూ.53.52 లక్షలు, నందికొట్కూర్‌లో 14 మందికి రూ.3.36 లక్షలు, నంద్యాలలో 37 మందికి రూ.8.88 లక్షలు, పాణ్యంలో ఒకరికి రూ.24 వేలు, శ్రీశైలంలో 27 మందికి రూ.6.48 లక్షలు, వెరసి మొత్తం 857 మంది చేనేత లబ్ధిదారులకు రూ.205.68 లక్షల జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, బెస్త సంక్షేమ సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మునిసిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్తకళల సంఘం డైరెక్టర్ సునీత అమృత్ రాజ్ తదితరులు చేనేత లబ్ధిదారులకు చెక్‌ను అందచేశారు.

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్

భద్రత గాలికే..

- నిబంధనలు పాటించని పరిశ్రమలు
- గ్రీన్‌కోలో రెండు ప్రాణాలు బలి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పరిశ్రమల్లో కార్మికుల భద్రత గాలిలో దీపంలా మారింది. పరిశ్రమలు నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీని ఫలితంగానే నిర్మాణంలోని గ్రీన్‌కో పరిశ్రమలో ఇద్దరు బీహార్ కార్మికులు బలయ్యారు....

ప్రయివేటు పరిశ్రమల్లో భద్రతాలోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పని ప్రదేశాల్లో కార్మికులు మృత్యువాత పడుతుండటమే అందుకు నిదర్శనం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4 ఇండస్ట్రియల్ ఎస్టేట్లు ఉన్నాయి. వాటిలోని పరిశ్రమలతో పాటు జిల్లా వ్యాప్తంగా 23 భారీ పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా సిమెంట్, కెమికల్, స్పాంజ్ ఐరన్, పివిసి పైపులు, పరిశ్రామిక ఆల్కహాల్, పుట్టగొడుగుల ఉత్పత్తి పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో 9,613 మంది పని చేస్తున్నారు. జిల్లాలో 5,165 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. వాటిలో 44,048 మంది ఉపాధి పొందుతున్నారు. పరిశ్రమల్లో వివిధ దశల్లో తనిఖీలు తప్పనిసరిగా చేయాలి. ప్రైవేటుగా థర్డ్ పార్టీ, ఆపై కాలుష్య నియంత్రణశాఖ, కార్మికశాఖ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, హజర్డస్ ఫ్యాక్టరీస్ (పెద్ద పరిశ్రమలకు) ప్రత్యేకంగా నియమితులైన సేఫ్టీ అధికారి, ఇవికాకుండా కార్మికుల భాగస్వామ్యంతో సేఫ్టీ కమిటీ. ఇలా ఆయా పరిశ్రమలకు తగినట్లు మూడు నెలలకోసారి తనిఖీలు సాగించాలి. గుర్తించిన లోపాలు సరి చేసుకోవాలి. లేకుంటే కఠిన చర్యలు తీసుకోవాలి. తనిఖీలు చేసి లోపాలను గుర్తించినా చాలా చోట్ల లంచాల మత్తు, అధికార సిఫార్సులతో పట్టీపట్టనట్లు వ్యవహరించడం ప్రమాదాలకు దారి తీస్తోంది. దీంతో పని ప్రదేశాల్లోనే కార్మికులు మృత్యువాతపడుతున్నారు. నంద్యాల జిల్లా పాణ్యం మండలంలో నిర్మిస్తున్న గ్రీన్‌కో విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమ ముందు నుంచీ వివాదాల మయంగా మారింది. తొలుత పరిశ్రమకు భూములిచ్చిన వారికి పరిహారం ఇవ్వకుండా నిర్బంధం ప్రయోగించి వార్తల్లోకెక్కిన ఈ పరిశ్రమ నిర్మాణ పనుల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటూ వివాదాలకు కారణం అవుతోంది. నిర్మాణంలో ఉన్న గ్రీన్‌కో పరిశ్రమలో శుక్రవారం ప్రమాదం చోటు చేసుకోవడంతో ఇద్దరు బీహార్ కార్మికులు మృత్యువాతపడ్డారు. పరిశ్రమలో నాలుగో టన్నెల్ సాల్ట్ జోన్ పరిధిలో టన్నెల్ లోపలి భాగంగా పనులు జరుగుతుండగా ఒక్క సారిగా టన్నెల్ పై భాగం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో టన్నెల్ లోపల పనులు చేస్తున్న కూలీల్లో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన కార్మికులను బీహార్ రాష్ట్రం లవలాంగ్‌కు చెందిన మునేరిక్(33), కర్నిబార్ గ్రామానికి చెందిన సోను కుమార్ (20)గా గుర్తించారు. మరో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారిని అంబులెన్స్‌లో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో టన్నెల్ ప్రాంతంలో పది మంది కూలీలు ఉన్నట్లు సమాచారం. ఘటన జరిగిన వెంటనే బీహార్ వాసులు కోపంతో రగిలి పోయారు. గ్రీన్ కో కు చెందిన వాహనాలను, అంబులెన్స్‌ను ధ్వంసం చేశారు. ఆ ప్రాంతం అంతా రణరంగంగా మారింది. కంపెనీ ప్రతినిధులు మీడియా వారికి ప్రవేశం లేకుండా అడ్డంకులు సృష్టించారు. గురువారం రాత్రికూడ ఒక వ్యక్తికి ప్రొక్లైన్ తగిలి చనిపోయినట్లు సమాచారం. సరైన వసతులు కార్మికులకు కల్పించకుండా వారి ప్రాణాలతో చెలగాటం ఆడతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వ్యక్తం అవుతోంది.

గ్రీన్‌కో మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ బాబు

ప్రజాశక్తి - పాణ్యం

సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ నిర్మాణం టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని, చనిపోయిన కార్మికులకు రూ.50 లక్షల పరాహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. ఘటన స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా కార్మికులకు పనిలో దింపడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. జిల్లా అధికారులు కూడా కంపెనీ యాజమాన్యం తన ఇష్టానుసారం పనులు చేస్తున్న చూసి చూడనట్టు ఉన్నదని వారు విమర్శించారు. వలస కార్మికులకు ప్రత్యేక చట్టం ఉన్న ఆ చట్టం ప్రకారం ఏ ఒక్కటి కూడా అక్కడ అమలు కావడం లేదని పేర్కొనానరు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ ప్రమాదవ సంఘటనపై సమగ్ర విచారణ జరపాలన్నారు.

గౌరు వెంకట రెడ్డి పరామర్శ

సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ నిర్మాణం టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి ప్రభుత్వాని కోరారు. శుక్రవారం ఘటన స్థలానికి గౌరు వెంకట రెడ్డి వెళ్లి క్షతగాత్రులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా గౌరు వెంకట రెడ్డి మాట్లాడారు. మళ్ళీ ఇలాంటి సంఘటన జరగకుండా చూడాలన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్ బీమా సదుపాయం గ్రీన్ కో సంస్థ వాళ్ళు కార్మికులకు చేపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, కాల్వ రజాక్ బాషా, పిన్నాపురం మాజీ ఎంపీటీసీ రమణ, గుమి తం తాండ గుళ్ళు నాయక్,వెంకటేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్నగౌరు వెంకటరెడ్డి

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియ చెల్లించాలి : సిపిఎం

నంద్యాల కలెక్టరేట్ : గ్రీన్ కో సోలార్ ప్రాజెక్టులో పనిచేస్తూ ప్రమాదంలో మృతి చెందిన బీహార్ కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పిన్నాపురం సోలార్ ప్రాజెక్టు లో సరైన సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఇద్దరు కార్మికుల దుర్మరణం చెందారని అన్నారు. సంబంధిత యాజమాన్యం పైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మొదటి నుండి గ్రీన్ కో వివాదాలు నే ఉంటుందని, రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతంగా రైతుల భూములు లాక్కొని పనులు సాగిస్తున్నారని పేర్కొన్నారు.

ఘటనపై వెంటనే విచారణ చేపట్టాలి : సిఐటియు

పాణ్యం : గ్రీన్ కో సోలార్ ప్రాజెక్ట్ టన్నేల్ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనపై ప్రభుత్వ అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్, మండల కార్యదర్శి కే భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు. లేకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఎన్నికలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

మణిపూర్ సీఎం రాజీనామా చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మణిపూర్‌లో కుకి, గిరిజన తెగకు చెందిన ఇద్దరమ్మాయిలను నగ్నంగా ఊరేగించి ఆ తర్వాత వారిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి బిరన్ సింగ్ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం నాయకులు పి.పకీరు సాహెబ్ అధ్యక్షతన స్థానిక సిపిఎం కార్యాలయం నుండి ర్యాలీగా కొత్త బస్టాండ్ చేరుకొని మణిపూర్ ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ మణిపూర్‌లో పరిస్థితులకు కేంద్రమే కారణమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ, రైతు సంఘం నాయకులు నారాయణ, మహిళా సంఘం నాయకులు నాగేశ్వరమ్మ, మహేశ్వరి, లక్ష్మీ, రేష్మ, మక్బుల్ ,తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల:** దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను ప్రజాస్వామ్యవాదులు, అందరూ కలిసి ఖండించండి అని ఐద్వా జిల్లా నాయకురాలు జి సేబా రాణి, మండల నాయకురాలు ఎన్ హైమావతి ప్రజలను కోరారు. బేతంచెర్ల పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్ నందు ఐద్వా మండల నాయకురాలు ఎన్ హైమావతి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు పూర్తిగా రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడి చేసి హింసించి నా వారిపై కఠిన శిక్షలు విధించే విధంగా చర్యలు చేపట్టకపోతే ఐద్వా ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలను రాజకీయ పార్టీలను కలుపుకొని ఆందోళన ఉధతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్కే నాగలక్ష్మి, శోభారాణి, విజయలక్ష్మి, శ్రీదేవి, సంతోషమ్మ, మహాలక్ష్మి, నారాయణమ్మ, మధురవాణి, సిఐటియు నాయకులు ఎల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు, స్వామి నాయుడు, రామచంద్రుడు ,ఎస్సీ కలాం శ్రీనివాసులు, మసాలా రాముడు తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో.. నంద్యాల : నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా అధ్యక్షుడు డక్కా కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దళితుల పైన, మహిళల పైన, మైనారిటీల పైన దాడులు జరుగుతున్న స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, భార్గవ్, రమణ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

మహిళల పట్ల అసంఘీక శక్తులు చేసిన దుశ్చర్య సంఘటన యావత్ సభ్య సమాజం సిగ్గు పడే సంఘటన అని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్ శివ పేర్కొన్నారు. నంద్యాలలో వారు మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. సమావేశంలో సంజయ్, వినీత్, శ్రీను, ప్రవీణ్, కుమార్, పాల్గొన్నారు. **ఆత్మకూర్:** మణిపూర్ ఘటనను నిరసిస్తూ అఖిలభారత ప్రజాతంత్రం మహిళా సంఘం ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం ముందర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకురాలు దాసమ్మ, శ్రామిక మహిళా సంఘం నాయకురాలు భారతిలు మాట్లాడారు. మణిపూర్ అల్లర్లపై ఇంతకాలం ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని అన్నారు. మహిళలు అపర్ణ వరలక్ష్మి శాంతి ఇందిరమ్మ లింగమ్మ సువార్తమ్మ, భాగ్యమ్మ సంతోషమ్మ కుమారి ప్రజా సంఘాల నాయకులు ఏ రణధీర్ జీ నాగేశ్వరావు పి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బేతంచెర్లలో..

ఆత్మకూరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తపరుస్తున్న మహిళలు

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం నిర్వహించే గ్రీవెన్స్ డేలో స్వీకరించిన దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ సంబం ధిత అధికారులకు ఎండార్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆయన ఛాంబర్ లో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా రెవిన్యూ అధికారి బి. పుల్లయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల నుండి వివిధ సమస్యలపై 47 వినతులు అందాయని వీటన్నింటినీ నిబంధనల మేరకు పరిష్కరించేం దుకు కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

డిజిటల్ అసిస్టెంట్‌పై దాడి చేసిన వారిపైన చర్యలు తీసుకోండి

గత రెండు రోజుల క్రితం సంద్యాల జిల్లాలోని సంజామల మండల ఆర్.లింగం దిన్నె సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ మహేష్‌పై దాడిచేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.జయవర్ధన్ రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కె. వెంకట సుధాకర్,ఉపాధ్యక్షులు ఎస్. గోపినాథ్ సహాయ కార్యదర్శులు ఎన్. సత్యనారాయణ రెడ్డి,టి. శివశంకర్‌లు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్‌ను కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రీవెన్సీ డే లో సచివాలయం ఉద్యోగుల సంఘం ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గ్రామ, వార్డ్ సచివాలయాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలి

- పిడి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని డ్వామా పిడి రామచంద్రారెడ్డి, బేతంచెర్ల ఎంపీడీవో వెంగన్న, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు. బేతంచెర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయము నందు ఎంపీడీవో వెంగ న్న ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు కార్యదర్శులతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలోనే కాకుండా రాబోయే నెలల్లోనూ మొక్కలపై వాటిని సంరక్షించే విధంగా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీవిద్య, సర్పంచు, రాజు యుగంధర్ రెడ్డి ఎస్తేరమ్మ, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిడి రామచంద్రారెడ్డి

దశల వారి ఆందోళన ఉధృతం

రెండో రోజు విఆర్ఎల దీక్షలు - పలువురు సంఘీభావం

ప్రజాశక్తి-విలేకరులు

విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలని రెండో రోజు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా తహశీల్దార్ల కార్యాలయాల ముందు దీక్ష చేశారు. దశల వారి ఆందోళనకు ప్రభుత్వం స్పందించక పోతే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం , రెవ్యూ సిబ్బంది విఆర్ఎల దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఆగస్టు నెల 7, 8 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన , ఆగస్టు 23, 24 తేదీలలో విజయవాడలో దీక్షలు చేపడతామన్నారు. 25న నేరుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తమ సమస్యలను విన్నవిస్తామన్నారు.

ఆత్మకూర్: విఆర్ఎలు ఆత్మకూర్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెండో రోజు దీక్షలను కొనసాగించారు. విఆర్ఎల యూనియన్ నాయకులు ముర్తుజా, శ్రీనివాసులు, వలిలిం గస్వామి తదితరులు మాట్లాడారు. నాలుగేళ్లుగా అనేకసార్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని అన్నారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్ వెంటనే పరిష్కరించాలన్నారు. యూనియన్ నాయకులు రవి, మనోహర్, నాగమయ్య, భాగ్యమ్మ, మధు పాల్గొన్నారు.

రెవెన్యూ సిబ్బంది సంఘీభావం

బేతంచెర్ల: రెవెన్యూ శాఖకు విఆర్ఎలు వెన్నముక లాంటి వారని డిప్యూటీ తహశీల్దార్ సత్యదీప్ అన్నారు. రెవెన్యూ శాఖలో విఆర్ఎలు వెన్నెముక లాంటివారని బేతంచెర్ల తహశీల్దార్ సత్యదీప్, ఆర్ఐ శ్రీదేవి అన్నారు. విఆర్ఎల న్యాయమైన సమస్యలపరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో రెండో రోజు విఆర్ఎల ఆందోళనకు వెన్యూ శాఖ సిబ్బంది సంఘీభావాలని తెలిలిపారు. డిప్యూటీ తహశీల్దార్ సత్యదీప్, ఆర్ఐ శ్రీదేవి మాట్లాడారు. విఆర్ఎలు అంకిత భావంతో పని చేస్తున్నారని చెప్పారు. బేతంచెర్ల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎస్కే బాషా సంఘీభావం ప్రకటించారు. సిఐటియు జిల్లా నాయకులు ఎల్లయ్య, వైబి వెంకటేశ్వర్లు మాట్లాడారు. విఆర్ఎలు మద్దిలేటి, పుల్లయ్య మహేశ్వరమ్మ నాగలక్ష్మి చిన్నన్న, శివలక్ష్మి, మద్దమ్మ, మద్దిలేటి స్వామి, రాముడు, బాలయ్య, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **కొత్తపల్లి:** గ్రామ సేవకుల సమస్యలను పరిష్కరించాలని ఎపి గ్రామ రెవెన్యూ శాఖల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రవి, సలాం బాష, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు డిమాండ్ చేశారు.రెండో రోజు కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేశారు. నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పిస్తామని పే స్కేల్ అమలు చేస్తామని తదితర హామీలను ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలన్నారు. మియా సావ్, రామశేషయ్య, విజయుడు, నాగన్న భూషన్న, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, సవారయ్య , మాబాష పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్:** విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పకీరు సాహెబ్ డిమాండ్ చేశారు. విఆర్ఏలు రెండో రోజు దీక్షలను వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, గ్రామాలలో పనిచేస్తున్న విఆర్ఎల న్యాయమైన డిమాండ్లకు పరిష్కారం చూపాలన్నారు. సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. విఆర్ఏల సమస్యల పరిష్కరించకుంటే దశలవారీగా పోరాటాలు ఉధృతం చేస్తామని, అప్పటికి ముఖ్యమంత్రి స్పందించకపోతే ఆగస్ట్ 7న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. **బనగానపల్లె :** తహసిల్దార్ కార్యాలయం ముందు రెండోరోజు విఆర్ఎలు మండల అధ్యక్షుడు బాలుడు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేశారు. గ్రామ సేవకుల సంఘం నాయకులు గౌస్, రవికుమార్, మనోహర్, శేషు కుమార్ ,మద్దిలేటి, తిమ్మయ్య, చెన్నప్ప, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, మద్దయ్య, సుబ్బ లక్ష్మమ్మ, దేవమ్మ ,బాలమ్మ, నాగమ్మ పాల్గొన్నారు. **చాగలమర్రి:** న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గ్రామ సేవకుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజేష్ డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెండో రోజు దీక్షలు చేశారు.ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెల 7, 8 జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన ,23, 24 తేదీలలో విజయవాడలో దీక్షలు చేపడతామన్నారు. 25వ తేదీ నేరుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలుసుకొని తమ సమస్యలను విన్నవించుకుంటామని తెలిపారు. గ్రామ సేవకుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్లా, కార్యదర్శి నరసింహులు, ఉపాధ్యక్షులు వేణు, కోశాధికారి ఆనంద్, సభ్యులు మల్లేష్ జింక ప్రసాద్,రమణ పాల్గొన్నారు.

ఆత్మకూరు : రిలే దీక్షలో మాట్లాడుతున్న విఆర్ఎలు

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లబ్ధి పొందిన ఇద్దరు లబ్ధిదారులకు శుక్రవారం నూనెపల్లె ఎంపీ కార్యాలయంలో రూ.10, 45,000 చెక్కులను ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, ఎంపికి కృతజ్ఞతలు తెలిపారు.

చెక్కులు పంపిణీ చేస్తున్న నంద్యాల ఎంపీ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని కంబాలపాడు రహదారి లోని హైవే బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మెకానిక్ పెద్దయ్య (19) అనే మృతి చెందాడు. శుక్రవారం స్థానిక మెకానిక్ షెడ్‌లో పెద్దయ్య కారు తీసుకొని ట్రైల్‌కు వెళ్తుండగా హైవేలో కారు అదుపుతప్పి ఎదురుగా ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి గోడను ఢీ కొనింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మతుడు క్రిష్ణగిరి మండలం కోయిలకొండ నివాసి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసు పత్రికి తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన మెకానిక్ పెద్దయ్య

రైతులకు పరిహారం నిర్ణయించాకే హైవే పనులు చేపట్టాలి

ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి - కొత్తపల్లి

కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి 167 కె నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే సహించేది లేదని రైతులకు నష్టపరిహారం నిర్ణయించాకే రహదారి పనులు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న వెన్నెల గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. రైతులు తమ దగ్గర ఉన్న సరైన పత్రాలతో అధికారులు గ్రామాల వారిగా ఏర్పాటుచేసిన కౌంటర్ల వద్ద కూర్చుని సంబంధిత అధికారులకు తమ పత్రాలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతులకు ముందుగానే నోటీసులు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతులతో విచారణ చేసి తమ భూమికి ప్రభుత్వం ఇంత రేటు ఇస్తుందని గ్రామ సభలో వివరించాలన్నారు. ఇష్టానుసారంగా మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి రైతుల నుంచి పత్రాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం మన్నారు. రైతులందరూ అధికారులకు బ్యాంకు బుక్కు సంతకాలు చేయకుండా ఉండాలన్నారు. రైతులకు రైతు సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎకరా రూ.20 లక్షల పైన మార్కెట్ ఉంటే రిజిస్టర్ విలువ ఆధారంగా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. అప్పట్లోనే శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో ఈ మండలం నుంచి ఎక్కువమంది భూములు కోల్పోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం ప్రభుత్వం నుంచి రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. ప్రభుత్వం అదే ధోరణి వహించడం అన్యాయం అన్నారు.

రైతులకు నష్టం లేకుండా న్యాయం చేస్తాం : ఆర్‌డిఒ

కల్వకుర్తి నుంచి నంద్యాల జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టం లేకుండా నష్టపరిహారం చెల్లించి న్యాయం చేస్తామని ఆర్డిఓ దాసు తెలిపారు. వారు మాట్లాడుతూ 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందిస్తామ న్నారు. రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందకుండా అధికారులు అడిగిన అన్ని పత్రాలను సకాలంలో ఇవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వ భూమి సాగులో ఉన్న రైతులకూ ప్రభుత్వం నుంచి పరిహారం వస్తుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న, ఆర్ఐ జహంగీర్, వీఆర్వోలు, రైతులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యేసు రత్నం నారాయణ మూర్తి

కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూరు

విద్యుత్ శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజినల్ కార్యదర్శి బి.నారాయణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సిబ్బంది వ్యవసాయ కనెక్షన్లు కరెంటు లైన్లకు స్తంభాలు మొదలగు వాటిని స్ట్రింగ్ చేస్తూ ట్రా గింగ్ చేస్తుంటారని, వారికి రక్షణ కవచాలు లేకపోతే ప్రమాదాలు జరిగితే తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే రెయిన్ కోట్ గ్లౌజులు, బూట్లు, టూల్ కిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేసి, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. కార్మిక నియమాకాలు చేపట్టాలని వైఎస్ఆర్ ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.

రాయలసీమ గళంను ఢిల్లీలో వినిపిద్దాం

- రాయలసీమ స్టీరింగ్ కమిటీ

ప్రజాశక్తి - మహానంది

రాయలసీమకు రావాల్సిన నీళ్ళు,నిధులు,నియామకాలలో సమాన వాటా కోసం ఈనెల 28న నిర్వహించే చలో ఢిల్లీలో రాయలసీమ గళాన్ని వినిపిద్దాం అనిరాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు యం. వి. రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలంలోని నందిపల్లె గ్రామంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అప్పర్ భద్ర ప్రాజెక్టు, తదితర రాయలసీమ సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి వివరించాలన్నారు. తిరుపతి, కడప, గుత్తి, కర్నూలు ప్రాంతాల మీదుగా ఢిల్లీ వెళ్లేందుకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఛలో ఢిల్లీ ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. నందిపల్లె గ్రామ రైతులు, ఆవుల ఈశ్వర్ రెడ్డి, బశినేని కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - రుద్రవరం

బడి ఈడుపిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈఓ కోటయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని మందలూరు గ్రామములో మండల ఉపాధ్యక్షులు వీరశేఖర్ రెడ్డి సర్పంచ్,నిర్మల దేవి, వైసిపినాయకుడు శ్రీనివాసరెడ్డి కలసి డ్రాప్ అవుట్ పిల్లలను బడిలో నమోదు చేయించుటకు వారి ఇంటి వద్దకు వెళ్లి చదువు ఆవశ్యకతను వివరించారు. ఎంఇఒ మాట్లాడుతూ డ్రాప్అవుట్ విద్యార్థులను తిరిగి మరల వారిని బడిలో చేర్పించుటకు ఒప్పించడం జరిగిందన్నారు. విద్య సహాయకులు సబియా, డిజిటల్ అసిస్టెంట్ చరణ్, ఐఈఆర్పి, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఇఒ

ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి, నంద్యాల కలెక్టరేట్

ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన ప్రతిపంటను ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ మండలి ఛైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఖచ్చితమైన పంట నమోదు చేయాలని ఆదేశించారు. ఏడిఏలు సూపర్ చెక్ చేయాలన్నారు. లక్ష్యం మేరకు భూసార పరీక్షలు, విత్తన రసాయనిక ఎరువుల పరీక్షలు నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు, రసాయనిక ఎరువుల దుకాణాల్లో విస్తృత దాడులు నకిలీ, బ్లాక్ మార్కెటింగ్ విధానాన్ని అరికట్టేందుకు సీరియస్ చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. సిసిఆర్సి కార్డులను పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. పశుసంవర్ధక సంచార వైద్య వాహనాలను క్షేత్రస్థాయిలో తిప్పి పశు సంపదకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం మంజూరు చేయని విధంగా ప్రస్తుత ప్రభుత్వం కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు మంజూరు చేసిందన్నారు. జిల్లాకు కేటాయించిన 20వేల సిసిఆర్సి కార్డుల పంపిణీ లక్ష్యాన్ని అధిగమించేందుకు వ్యవసాయ అధికారులు పెద్ద ఎత్తున కషి చేయాలన్నారు. తాను ప్రతిరోజు రెండు రైతు భరోసా కేంద్రాలను నెల రోజులపాటు పర్యవేక్షిస్తానని అందుకు సంబంధించిన షెడ్యూల్ ను ఇవ్వాల్సిందిగా వ్యవసాయ ఏడిఎలను ఆయన సూచించారు. పంటలపై రైతులకు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, మార్కెటింగ్, మార్క్ఫెడ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగల భరత్ కుమార్ రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి వారికి ఇళ్ల స్థలాను పంపిణీ చేసి, గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ద్వారా రుణాలను అందజేయడం జరుగుతున్నదని ఎమ్మెల్యే రవిచంద్ర కిశోర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాలలో నియోజకవర్గంలో పేదలకు అందజేసిన ఇళ్ల స్థలాలకు సంబంధించి గృహనిర్మాణ సంస్థ ద్వారా ఇప్పటివరకు నిర్మించిన గృహాలు, వాటి పురోగతి, రుణాలు, తదితర అంశాలపై జిల్లా హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిశోర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం సంబంధించి 4601 ఇళ్ల నిర్మాణాలకు గృహ నిర్మాణ సంస్థ ద్వార లోన్లు మంజూరు కావడం జరిగిందని, 3432 ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. 1109 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలో ఇటీవల కోర్టుకేసులో ఉన్న స్థలాన్ని పరిష్కరించి 3006 మంది పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశామన్నారు. వాటికి కుడా గృహనిర్మాణ సంస్థ ద్వార రుణాలను మంజూరు చేసేందుకు అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. నంద్యాల, గోస్పాడు మండలాల్లో పలు గ్రామాలు కుడా పరిధిలోకి రాకపోవడం వల్ల ఆయా గ్రామల్లో ఇళ్ల స్థలాలు కేటాయించలేదని, త్వరలో వాటిని కుడాలో భాగం చేసి పేదలకు ఇళ్ల స్థలాలు, రుణాలు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ముసుగులో మంత్రి బుగ్గన దోపిడీ : టిడిపి

ప్రజాశక్తి-డోన్

ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన అభివృద్ధి ముసుగులో ప్రజాధనాన్ని దోచేస్తున్నాడని టిడిపి డోన్ ఇంచార్జి ధర్మారం సుబ్బారెడ్డి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణలు ఆరోపించారు. శుక్రవారం డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రజల సొమ్ముతో నాసిరకం కట్టడాలు కట్టడం మొన్న వెంకటనాయునిపల్లె తమలపాకు రోడ్డు,ఇప్పుడు ఇండోర్ స్టేడియం నాసిరకం కట్టడాలేంటని బినామీ కాంట్రాక్టర్లతో కమిషన్ లు తీసుకుని నాసిరకంగా పనులు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. డోన్ పట్టణంలో బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియం ప్రారంభం చేసిన మొదటి వర్షానికే లీకేజీ చూస్తే బుగ్గన క్వాలిటీకి ఏమిటి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఆర్భాటాలకే తప్ప ఆచరణలో అంతా డొళ్ళ తనం ఉందని అన్నారు. కూరగాయల మార్కెట్ను నాలుగు సంవత్సరాల క్రితం కూలదోసి గ్రౌండ్ ఫ్లోర్ ఫస్ట్ ఫ్లోర్ కడతామని నమూనాను వదిలి నాలుగు సంవత్సరాల నుండి నేటికీ గ్రౌండ్ ఫ్లోర్ కంప్లీట్ కాకుండా జనాలను,కూరగాయల వ్యాపారస్తులను రోడ్డుపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు,డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లికార్జున,నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు,సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి,గోవిందరెడ్డి,డోన్ మండలం టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు,క్లస్టర్ ఇంచార్జ్ మిద్దెపల్లె గోవిందు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి

దళితుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

దళితుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పూలరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎస్సీల సమస్యలను ఏపీ ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పూలరాజు మాదిగ ఆధ్వర్యంలో ఏఎస్ఓ వెంకటరామిరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. పూలరాజు మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామాల్లో వారానికి ఒక్కసారైనా దళిత కాలనీల్లో ప్రభుత్వ అధికారులు సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. దళితులపై దాడులను అరికట్టాలని కోరారు. ఏపీ ఎమ్మార్పీఎస్ మీడియా కన్వీనర్ మధు మాదిగ, కైప ఎమ్మార్పీ ఎస్ గ్రామ అధ్యక్షులు అంకన్న, ఉపాధ్యక్షులు వెంకటస్వామి , పిఎస్ సుబ్బరాయుడు, కటికవానికుంట మండల అధ్యక్షులు నందివర్గం శివుడు , నాయకులు పాల్గొన్నారు.

పొదుపు గ్రూప్ల్లో రాజకీయాలు వద్దు..

ప్రజాశక్తి - మహానంది

పొదుపు గ్రూప్లలో పార్టీ రాజకీయాలు వద్దు అని పొదుపు సంఘాల మహిళలు పేర్కొన్నారు. శుక్రవారం గాజులపల్లి అర్ఎస్ గ్రామంలో పొదుపు సంఘాలకు చెందిన బుక్ కీపర్ కిరణ్ను విధుల్లో కొనసాగించాలని గ్రామంలో ఉన్న 28 గ్రూప్లకు చెందిన మహిళలు బుక్కపురం గ్రామం లోని పొదుపు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. పొదుపు మహిళలు మాట్లాడుతూ గాజుల పల్లి గ్రామంలో పదేళ్లగా బుక్ కీపర్గా విధులు నిర్వహిస్తున్న కిరణ్ కుమార్ను విధుల నుండి తొలగించడం అన్యాయం అన్నారు. పొదుపు ఐక్య సంఘం సభ్యులను మీటింగ్కు పిలవకుండా కొత్త సభ్యులను ఎన్నుకోవడం, పొదుపు సంఘాలకు కొత్త లోన్లు ఇవ్వొదని సిసి రామలక్ష్మమ్మ బ్యాంకు అధికారులకు తెలపడంపై పొదుపు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదుపు సంఘాల వారితో బుక్ కీపర్ కిరణ్ వాడుకున్న మొత్తం వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తానని చెప్పినా అతన్ని అధికారులు వేధిస్తున్నారని మహిళలు వాపోయారు.

ఆర్బికె నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పాములపాడు

రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ ఈ ఈ రామకృష్ణారెడ్డి, డి ఈ ధనబాబులు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాడు మండలంలోని తుమ్మలూరు, జూటూరు గ్రామాల్లో నిర్మాణ ంలో ఉన్న ఆర్బికే కేంద్రాలను వారు పరిశీలించారు. పిఆర్ రాఘవేంద్ర ప్రసాద్, వైసీపీ మండల నాయకులు జి. రామలింగేశ్వర రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల

ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా మని ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన కార్యాలయం దగ్గరికి రావచ్చునని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం దోర్నిపాడు మండలం చాకరాజవేముల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను బుక్లెట్ల ద్వారా వివరించారు. తానెప్పుడూ అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తన కార్యాలయం దగ్గరకు రావచ్చునన్నారు..

మాట్లాడుతున్న ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా

మాతాశిశు సంరక్షణను బాధ్యతగా నిర్వహించాలి : చైర్పర్సన్

ప్రజాశక్తి - ఆత్మకూరు

మతాశిశు సంరక్షణను వైద్యులు, ఆరోగ్య సిబ్బంది బాధ్యతగా నిర్వహించాలని మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ ఆసియా సూచించారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఎపి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కేర్ కంపానియన్ ప్రోగ్రాంను మున్సిపల్ చైర్పర్సన్ ఆసియా మరూఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ గూర్చి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రోగ్రాంను వైద్య సిబ్బంది బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. తల్లి ప్రసవించిన అనంతరం బిడ్డ సంరక్షణతో పాటు తల్లి పోషకాహారం తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా నూరా హెల్త్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ మాట్లాడుతూ ప్రసవించిన తల్లులకు చేరువలోఉండేటట్లు యాప్, టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేశారని తెలిపారు. దీని ద్వారా ప్రసవించిన తల్లి తన సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న లక్ష్మి, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ వసంత కుమారి, సూపర్వైజర్ రవికుమార్, వైద్య సిబ్బంది సరోజ,మానస, రాఘవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన కో ఆర్డినేటర్లు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని ఎమ్మెల్యే గంగుల స్వగృహంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నియోజకవర్గ కోఆర్డినేటర్లు ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డిని ఘనంగా సన్మానించారు. నాడు పాదయాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకు ంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మళ్ళీ పునరుద్ధరించిన సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.కోఆర్డినేటర్స్ రాజ్ కుమార్, రామకృష్ణ, సుధాకర్,కరీం, రమణా రెడ్డి, జర్మియా తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా.. సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రజాశక్తి - రుద్రవరం

స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన ఎంపీడీవో మధుసూదనరెడ్డి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మూడు నెలల అభివృద్ధి పురోగతిపై మండల విద్యాశాఖ అధికారి, వ్యవసాయ అధికారి, పశువైద్యాధికారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, హౌసింగ్ ఏఈ, తోపాటు పలు శాఖలకు సంబంధించిన అధికారులు సభలో వివరించారు. గ్రామాల అభివృద్ధి సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులను ప్రశ్నించకపోవడంతో సమావేశం సాదాసీదాగా ముగించారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు మాధవి, తహసిల్దార్ రవీంద్ర ప్రసాద్, పశువైద్య శాఖ ఉపసంచాలకులు గిడ్డ య్య ఆయా శాఖ అధికారులు, పలువురు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పశువుల కాపరి మృతి

ప్రజాశక్తి - మహానంది

విద్యుదాఘాతంతో పుశుల కాపరి మృతిచెందిన ఘటన మండలంలోని గాజులపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గాజులపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బింగిరి చిన్న పాములేటి (29) అనే యువకుడు పశువులు కాసేందుకు రోజులాగే శుక్రవారం పశువులు కాసేందుకు పొలాల వైపు వెళ్లాడు. విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న తీగలను పట్టుకొనగా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఆ పొలం యజమాని ఇబ్రహీం వెలుగు కోసం చిన్న బల్బును ఏర్పాటు చేసుకొని రెండు కరెంటు తీగలు స్తంభం వద్దకు వేయగా వాటిల్లో ఒక తీగ సపోర్టు తీగకు తగిలి కరెంటు సప్లై వచ్చినందున బాధితుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడి కుటుంబానికి విద్యుత్ అధికారులు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని స్థానికులు కోరుతున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

మృతి చెందిన చిన్న పాములేటి

పార్టీలకు అతీతంగా పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శుక్రవారం సున్నిపెంటలో సచివాలయము-3 నందు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికీ ఉచిత పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్కే దక్కిందని అన్నారు సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సుండి పెంట కాలనీకి ఇప్పటివరకు రూ.22 కోట్లు పనులు చేశామని, జలజీవన పథకం ద్వారా మరో ఏడు కోట్లు మంచినీటి పథకానికి వ్యయం చేయనున్నట్లు వివరించారు. పూర్తి హక్కులు తాసిల్దారు నుండి జిల్లా కలెక్టర్ చేయవలసినదేనని తెలిపారు. కాలనీలో పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు ఎవరి ఇంటిని వారికే ఉండేలాగా చేస్తానని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధృవపత్రాలు పంపిణీ చేసారు. అంతకుముందు సుండీపెంటలోని శ్రీశైల దేవస్థానం సిబ్బంది గృహ సముదాయ శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాజేంద్ర సింగ్, సెమికల్చర్ అధికారి శ్రీమతి పరమేశ్వరి,ఎంపీడీవో మోహన్ కుమార్,కార్యదర్శి బాలునాయక్, స్థానిక వైసిపి నాయకులు వట్టి వెంకటరెడ్డి,భరత్ రెడ్డి, ఎంఎ, రజాక్, రఫీ, తేజ, కన్వీనర్లు ఆటో మల్లికార్జున,ప్రభాకర్, మహిళలు పాల్గొన్నారు.

నందికొట్కూరు టౌన్ : జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల ఉచిత ధృవపత్రాల సర్వీసులు ఉందుతున్నాయని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందికొట్కూరు మున్సిపాలిటీ 13వ సచివాలయం పరిధిలో మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, సచివాలయ జె.సి.యస్ కన్వీనర్ అబూబక్కర్, కౌన్సిలర్లు అబ్దుల్ రవూఫ్, మనపాడు అశోక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బార్, డి.రమేష్ పాల్గొని లబ్ధిదారులకు వివిధ ధృవపత్రాలను అందజేశారు. ఆర్.ఐ శ్యామలాదేవి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు జబ్బార్, కౌన్సిలర్ లు, అబ్దుల్ రవూఫ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ధృవపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

సన్మానం చేస్తున్న దృశ్యం

బత్తుల సంజీవరాయుడుకి సన్మానం

ప్రజాశక్తి - పాములపాడు

జాతీయ బిసి సంఘం కార్యదర్శి బత్తుల సంజీరాయుడును బీసీ ఎస్సీ మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బీసీ ఐక్య సంఘం అధ్యక్షులు గట్టు శంకర్ గౌడ్ మైనార్టీ సంఘం నాయకులు జలాల్ సా మాట్లాడుతూ సంజీవ రాయుడు గత నాలుగు సంవత్సరాలుగా బీసీ సంఘం నాయకులుగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. ఈ సంవత్సరం జియో, వోడాఫోన్, ఐడియా, సలహాదారుడుగా ఎంపికయ్యారన్నారు. ఈ ప్రాంతంలో బీసీ సంఘం నాయకుడిగా అంత స్థాయికి ఎదగడం గర్వకారణం అన్నారు. బీసీ, ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి కాంచానం వేణుగోపాల్, బీసీ, సంఘం సీనియర్ నాయకులు ఎల్లా గౌడ్, అవాజ్ కమిటీ మండల అధ్యక్షుడు షేక్ సోడ మహబూబ్ బాష, పెంచికలపల్లి ఉప సర్పంచ్ శ్రీనివాసుల గౌడు, ఎస్సీ, యువజన నాయకుడు వినోద్ పాల్గొన్నారు.

గొడుగు నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన దళిత వైసిపి నాయకుడు గొడుగు నాగేశ్వర రావు శుక్రవారం అనారోగ్యంతో నంద్యాల లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో పలు స్వచ్చంద సేవా కార్యక్రమాలు చేపట్టేవారని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. వైసిపి నాయకులు సంతాప వ్యక్తం చేశారు.

హౌస్ టు హౌస్ సర్వే ప్రారంభం

గడివేముల: గడివేములలో నాడు ఎస్ ఎస్ ఆర్ 2023- 2024 లో భాగంగా తాసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఓటర్ల గుర్తింపు కార్డును సిబ్బందితో వెరిఫికేషన్ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తారకేశ్వరి, విఆర్వో ప్రసాద్ నాయుడు, సిబ్బందిపాల్గొన్నారు.

ఆర్సి, లైసెన్సులు ఇవ్వకుండా సతాయిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - చాగలమర్రి

నంద్యాల జిల్లాలో ఆర్టీవో అధికారులు ఆర్సి, లైసెన్స్ ఇవ్వకుండా సతాయిస్తున్నారని మానవ హక్కుల సంఘం జాతీయ ప్రతినిధి మౌలానా అబ్దుల్ మజీద్ ఆరిఫ్ అన్నారు. శుక్రవారం చాగలమర్రిలో తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఆర్సి కార్డులు ఇవ్వకుండానే ఇన్సూరెన్స్ను కట్టించుకుంటున్నారని, ఆర్సి లేకుండా బయట తిరగాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రభుత్వం ఆర్సి, లైసెన్సులను ఇవ్వాలని కోరారు.

మాట్లాడుతున్న మౌలానా అజిత్ అబ్దుల్ ఆరిఫ్

పారదర్శకంగా ఓటర్ల నమోదు

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ

సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

గ్రామ వాలంటీర్ల పాత్ర లేకుండా బిఎల్ఒల ద్వారానే ఓటర్ల నమోదు,వెరిఫికేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని బీజి రైల్వేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,బండి ఆత్మకూరు ఇన్చార్జి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట శివ తెలిపారు. శుక్రవారం తహసిల్దార్ రవికుమార్ ఆయన కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ హరితతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓట్ల నమోదు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఓటర్ల నమోదు,వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు.దీనిపై బిఎల్వోలు పార్టీ ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. సమావేశంలో వైసీపీ తరుపున ఎంపీపీ దేరెడ్డి సంజీవరెడ్డి,జేసీయస్ మండల కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి,టీడిపి నాయకులు నందిపాటి నరసింహ రెడ్డి,లింగారెడ్డిలతో పాటు ఇతర అధికార, ప్రతిపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం ఐటిడిఎ ఎపిఒను తొలగించండి

గిరిజన ప్రజా సమాఖ్య

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గిరిజనుల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, గిరిజనుల పట్ల చిన్నచూపు చూస్తూ చెంచు గూడాలకు వెళ్లి పర్యవేక్షణ చేయకుండా, ఉన్నతాధికారుల ఆదేశాలను లెక్కచేయనీ శ్రీశైలం ఐటీడీఏ ఏపీవోను విధుల నుంచి తొలగించాలని ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ గిరిజన సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ను కలిసి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం విజయవాడలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో జిపిఎస్ సంఘ నాయకులతో మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర బాబును కలిసి శ్రీశైలం ఐటీడీఏలో జరుగుతున్న అవినీతిపై అక్కడ పనిచేస్తున్న ఏపీఓ మురళీధర్ పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ ఐటిడిఏలోని సిబ్బందితో సమగ్ర విచారణ జరిపితే మురళీధర్ గురించి వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. నూతన ఏపీఓను నియమించి ఐటిడిఏ అభివృద్ధికి, చెంచుల ప్రగతికి పాటుపడాలని మేనేజింగ్ డైరెక్టర్ను వారు కోరారు.

నీటి సమస్య లేకుండా కృషి చేస్తా

డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

ప్రజలకు నీటి సమస్య లేకుండా అందించేందుకు కృషి చేస్తున్నామని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శుక్రవారం డోన్ పట్టణంలోని పేరంటాలమ్మ గుడి దగ్గర నుంచి తారకరామనగర్ వరకు 43 అడుగుల రోడ్డు వెడల్పు చేస్తున్నందున డోన్ పురపాలక సంఘం కు సంబంధించిన పైపులైను రోడ్డు కిందికి వెళుతున్నందున ఆర్ అండ్ బి అధికారులు కొత్త డిఐ పైపును ఏర్పాటు చేయడం జరిగిందని సదురు ప్రాంతంలో ఇంటర్ కనెక్షన్లని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పర్యవేక్షించారు. యుద్ధ ప్రాతిపదికన పనిని పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సురేష్ ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్మన్

ముస్లిం మైనార్టీ శ్మశానాన్ని కాపాడండి

ప్రజాశక్తి - నందికొట్కూరు

ముస్లిం మైనారిటీ స్మశాన సమస్యను పరిష్కారం చేయాలని శుక్రవారం జూపాడుబంగ్లా తాసిల్దార్కి ముస్లిం పెద్దలతో కలిసి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం. కర్ణ వినత పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో ముస్లిం మైనారిటీ స్మశానంలో కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సమస్యను గొడవలకు కారణం కాకుండా సామరస్యంగా పరిష్కరించాలని వారు కోరారు. వెంటనే తాసిల్దార్ వారు స్పందించి ఒకరోజు మీ స్మశానం దగ్గరకు వచ్చి అందరితో మాట్లాడీ సమస్య పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని, సహనం పాటించాలని తాసిల్దారు సూచించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ పెద్దలు తీయ టి రసూల్. జబ్బార్ మీయా చిన్న జాఫర్ మియా, దుబాయ్ బాబు, కల్లిముల్ల, నూరు, బాష, నబి రసూల్, తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్కు వినతిపత్రం ఇస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం

భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి దర్శించుకున్నారు. రెండు రోజుల పర్యటనక శ్రీశైలం వచ్చిన ఆయన శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనార్థమై ముందుగా ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోక ఇఒ లవన్న, దేవాలయ ప్రధాన అర్చకులు వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు శేష వస్త్రాలను ప్రసాదాలను జ్ఞాపికను ఈవో అందజేశారు.

క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న బీసీ రాజారెడ్డి

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి - బనగానపల్లె

యువత క్రీడలు ఆడటం ద్వారా శారీరక ధృఢత్వం లభించడంతో పాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణానికి చెందిన క్రీడాకారులకు రెండు జతల క్రికెట్ కిట్ల బ్యాగులను బిసి రాజారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాస్పూర్తి ప్రదర్శిస్తూ పట్టదలతో ఆడితే గెలుపు సొంతమవుతుందన్నారు. క్రీడలకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని బిసి రాజారెడ్డి పేర్కొన్నార

నేడు గోదాదేవి కళ్యాణం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహెూబిలంలో శనివారం శ్రీ గోదాదేవి ఆండాళ్ అమ్మవారి తిరు నక్షత్రాన్ని పురస్కరిం చుకొని గోదా కళ్యాణం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ అహెూబిలం 46వ పీఠాధిపతి రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో శ్రీవారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

NAME OF CHANGE

I SHAIK IRFANA PARVEEN (OLD NAME) D/O SHAMSHEER NAICK RESIDENTIAL OF H.NO: 7-333, SBI ROAD, BANAGANAPALLE, NANDYAL DISTRICT - 518124, ANDHRAPRADESH. I HAVE CHANGED MY NAME AS IRFANA BANU NAICK, HENCEFORTH I WILL BE KNOWN AS IRFANA BANU NAICK.